
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 27, ఆగస్టు 2024 16 పేజీలు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిఎంహెచ్ఓ శ్రీనివాస్



**చింతపల్లి ,ప్రభాతవార్త:**

గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు చింతపల్లి మండలం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సంద ర్శించారు. రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ కేసుల గురించి వాకబు చేసి సీజనల్ వ్యాధులపట్ల అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇళ్లను సందర్శించి డెంగ్యూ సోకితే బాధి తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు


16లో...

2వ పేజీలో.. వివరాలు



## కుదేలవుతున్న వ్యవసాయ రైతాంగం

- అదనపు రుణాల తిరిగి చెల్లింపుల కోసం
- పుస్తెలతాడులను కుదువ పెడుతున్న రైతు కుటుంబాలు
- అర్హత ఉన్నా వర్తించని రుణమాఫీ
- మాఫీ రుణం పొందడానికి తప్పని ఆగచాట్లు
- రైతులకు దక్కని సహకారం
- నిరాశ మిగిల్చిన ప్రభుత్వ నిర్ణయం
- స్పష్టత ఇవ్వలేక చేతులు దులుపుకుంటున్న అధికారులు



**భువనగిరి ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ప్రయోజనం పొంద డానికి పలు రైతు కుటుం బాలు భార్యల ఒంటి మీద ఉన్న పుస్తల తాళ్లను బ్యాం కులో తాకట్టు పెట్టి అద నపు రుణా లను చెల్లిస్తున్న సంఘ టనలు యాదాద్రి జిల్లాలో కొన సాగు తున్నాయి. ఇప్పటికే రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుని మూడు విడతలుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులను జమ చేసిన విధానంలో అనేకమంది నిలువ నీడలేని చిన్న, సన్న కారు రైతులు రేషన్ కార్డులు లేని పుణ్యంగా పంట రుణాలు పొందలేకపోయారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైన నెల రోజులు గడిచిపోతున్న అటు ప్రభుత్వం నుంచి గాని, ఇటు అధికార యంత్రం నుంచి గాని స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా పోవడంతో సదరు బాధిత రైతు కుటుబాలు తమ గోడును ఎవరికి వినిపించుకోలో తెలియక తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

రెండు లక్షల వరకు పంట రుణాలు పొందిన రైతులందరికీ ఏకకాలంలో రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం

8లో...

## విజ్ఞానపు వెలుగులు నింపిన శ్రీ కృష్ణుడు

16లో...



- నమ్మినవారికి కొండంత అండ
- గోపాలకృష్ణుడిగా పేరొందిన శ్రీకృష్ణుడు
- శ్రీకృష్ణుడి అనుగ్రహంతో దు:ఖాలు దరి చేరవని భక్తుల నమ్మకం
- శ్రీ కృష్ణుని పుట్టుక అద్భుతం, లీలలు పరమాద్భుతం
- మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపిన మార్గదర్శి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ప్రభాతవార్త, సూర్యాపేట:**

కృష్ణాష్టమి వేడుకలు సోమ వారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా భక్తిశ్రద్ధ లతో నిర్వ హించారు. శ్రీకృష్ణుడు జన్మించిన రోజును కృష్ణాష్టమి వేడు కలుగా జరుపు కుంటారు. శ్రీ మహావిష్ణువు ధరించిన 10 అవతా రాలలో ఎనిమిదవ అవ తారంగా నందన నామ సంవ త్సర దక్షిణాయన వర్ష ఋతువు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రం నాలుగో పాదన గురువారం అర్ధరాత్రి యదు వంశంలో దేవకి, వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడు. సమ్మోహన స్వరూపుడు. నమ్మినవారికి కొండంత అండ. అలౌకిక ఆనందానికి ప్రతిరూపం. మంచి వ్యక్తిత్వం. మాట మధురం. శ్రీకృష్ణుడుది చల్లని చూపు. చిలిపి కృష్ణుడిగా, గోపాలునిగా, రరుక్మిణి, సత్యభామలకు ఇష్టమైన వాడిగా, యాదవ ప్రభువుగా, దేవదేవునిగా, రాజనీతిజ్ఞుడిగా శ్రీకృష్ణుడు

## కుక్కల బెడద.... తీరేదెన్నడో..

- రేయంబవళ్లు గుంపులుగా సంచారం
- బెంబేలెత్తుతున్న ప్రజలు
- గత ఆరు నెలల్లో 250మందికి కుక్కకాటు
- పట్టించుకోని అధికారులు

**మోతె, ప్రభాతవార్త:**

చిన్న పిల్లలను బయటికి పంపాలంటే భయం. ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే హడల్.చీకటి పడ్డాక వీధిలోకి రావాలంటే దడ.ఇవీ ప్రస్తుతం పలు పల్లెల్లో పరిస్థితులు .ఇంతగా ప్రజలు భయాంధోళన చెందేది రౌడీలకో, గుండాలకో కాదు వీధీ కుక్కలను చూసి అంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు.గ్రామ గ్రామాన ఇవి గుంపులుగా సంచ రిస్తూ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.అయినప్పటికీ అధికారులు దృష్టి సారించలేకపోతున్నారు. ఈ సమస్య ఏళ్లతరబడి ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి.ఫలితంగా కొందరు వీటి కాటుకు గురై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతుండటం పరిపాటిగా





# పల్లెల్లో, పట్టణాలలో పడకేసిన పారిశుద్ధ్యం

మొదటి పేజీ తరువాయి

గున్య, టైఫాయిడ్ వంటి జ్వరాలతోపాటు అనేక అంటు వ్యాధులు వ్యాపించి ప్రజలు మంచాన బారిన పడిన సంఘటనలు రోజు రోజుకు పెరుగుతూ జ్వరాల కేసులు ఎకు ్కవ అవుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 5 వేలకు మందికిపైగా విష జ్వరాలు, అంటు వ్యాధులు వ్యాపించి ఇబ్బందులు పడుతున్నట్లు పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ జ్వరాలతో అనధికారికంగా నియోజకవర్గవ్యాప్తంగా 100 మందికిపైగా చనిపోగా ఇంకా ప్రస్తుతం వేలాది మంది విష జ్వరాలు ప్రబలి రక్త కణాల సంఖ్య తగ్గిపోవడం, ఒళ్లు నొప్పులు, వారాల తరబడి తగ్గని చలిజ్వరం, ముక్కులు నల్లగా మారడం వంటి వ్యాధులతో ఆస్పత్రుల చుట్టూ వైద్య సేవల కోసం రోగులు ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి నిత్యం కనపడుతుంది. ఈ విష జ్వరాల వల్ల



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రులన్నీ జ్వర బాధితులతో కిక్కిరిసి పోయి కనపడుతున్నాయి. మరోవైపు నియోజకవర్గవ్యాప్తంగా అనేక గ్రామాలల్లో ఆర్ఎంపి వైద్యుల వద్ద కూడా జ్వరం వచ్చి వైద్య సేవలు చేయించుకుంటు న్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. నియోజకవర్గంలో 2 మున్సిపాల్టీల్లో ఒక్క హుజూర్‌నగర్‌లోనే 100 పడకల ఏరియా ఆస ్పత్రి, 7 పిహెచ్‌సిలు ఉన్నా ఇక ్కడ వైద్య సేవలు సరిగా లేకపోవడంతో గత్యంతరం లేక ప్రాణభయంతో జ్వర బాధితులు ప్రైవేట్ ఆస్పత్రుల చికిత్సకు వెళుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్యం విషయంలో, వైద్య సేవల విషయంలో సమీక్ష సమావేశాలు పెట్టి అధికారులను హెచ్చరించినా క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్యం మె రుగుపడకపోగా అనేక చోట్ల ప్రభుత్వ వైద్య సేవలు తు. తు మంత్రంగా ఉన్నట్లు రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వైద్యం అందించాల్సిన వైద్యాధికారులు, పర్యవేక్షణ చేయాల్సిన జిల్లా స్థాయి అధికారులు పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారు కానీ క్షేత్ర స్థాయిలో ఇంటింటా నిర్బంధ వైద్య, సరైన రక్త పరీక్షలు నిర్వహించడం లేదని, రోగ నిర్ధారణ సక్రమంగా చేయడం లేదనే ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. ఈ విషయంలో ప్రభాతవార్త ప్రతినిధి జిల్లా అధి కారికి సమాచారం కోసం కాల్ చేసినా స్పందన లేకుండా పోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. జిల్లా అధికారే ఈ విధంగా ఉంటే వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అనే పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు.

**ప్రభుత్వ వైద్యశాలల్లో సక్రమంగా అందని వైద్య సేవలు.......**

నియోజకవర్గంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలు ఉండగా నియోజకవర్గంలో 7 పిహెచ్‌సిలు ఉండగా హుజూర్‌నగర్ మండలంలో లింగగిరిలో ఒక పిహెచ్‌సి, హుజూర్‌నగర్ పట్టణంలో 100 పడకల ఆస్పత్రి ఉన్నా అందుకు సరిపడా వైద్యులు ఉండక వైద్య సేవలు అంతంత మాత్రమే ఉన్నాయి. నేరేడుచర్ల మండలంలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉంటే ఇందులో పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో సరైన వైద్య సేవలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఇక్కడ కొంత మంది వైద్య



సిబ్బంది ముందస్తుగా సంతకాలు చేసి సస్పెండ్ అయిన సంఘటన వైద్య సేవ ల లోపాలను ఎత్తి చూపుతుంది. గరిడేపల్లి మండలంలో గరిడేపల్లి, కల్మల్ చెరువులో పిహెచ్‌సిలు ఉండగా అలాగే మఠంపల్లి మండలంలో ఒక పిహెచ్‌సి ఉంది.మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలకు కలిపి ఒక మేళ్లచెరువులో మాత్రమే పిహెచ్‌సి ఉంది. పాలకవీడు మండలంలో ఎలాంటి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లేకపోవడం వల్ల జ్వరాలతో బాధపడుతున్న రోగులు వైద్య చికిత్స కోసం నేరేడుచర్ల, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, ఖమ్మం వంటి ప్రాంతాలకువెళ్లాల్సిన పరి స్థితి నెలకొంది.

**వైద్యం పేరిట ప్రైవేట్ ఆస్పత్రులల్లో నిలువు దోపిడి .........**

హుజూర్‌నగర్, నేరేడుచర్లలలో గత కొంత కాలంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు వెలిసి వైరల్ జ్వరాలు వ్యాపించిన సందర్భంలో మెరుగైన చికిత్స పేరిట రూ. 30 వేల నుండి రూ.40వేల వరకు వసూలు చేస్తూ రోగులను దోచుకుంటున్న సంబంధిత వైద్యాధికారులు పట్టించుకున్న దాఖలా లేదు. ఇటీవల ఒక మహిళకు అబార్షన్ చేసిన విషయంలో ఆ మహిళ చనిపోయిన తర్వాత తు.తు మంత్రంగా వైద్యాధికారులు వచ్చి ఆస్పత్రిని సీజ్ చేశారే కానీ అనేక ఆస్ప త్రులకు అనుమతులు లేకున్నా చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారి వైఫల్యం చెందారని వార్తలు విన వస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతున్నాయని విమర్శలు గుప్పు మంటున్నాయి. చాలా ఆస్ప త్రులలో అనుమతులు లేకుండానే ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్లు, మెడికల్ షాపు లు నడిపిస్తున్నా పట్టించు కునే నాథుడే కరువయ్యారు. అనేక ఆస్పత్రుల్లో అర్హత లేని వైద్యులు చికిత్స చేస్తున్న వారిపై చర్యలు తీసకున్న దాఖలా లేకుండా పోయిం ది. జిల్లా వైద్యాధికారులు ఏదైనా సంఘటన జరిగినపుడు మాత్రమే ఆస్ప త్రులను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నారే తప్ప ప్రైవేట్ ఆస్ప త్రులను కట్టడి చేయకపోవడం వల్ల వైరల్ జ్వరాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ఆస్పత్రులను తనిఖీ చేయాలని పలువురు కోరుతున్నారు.

**ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలల్లో లోపించిన పారిశుద్ధ్యం**

గ్రామపంచాయితీల పాలకవర్గం పదవీ కాలం ముగిసిన తర్వాత నియోజకవర ్గంలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. పంచాయితీపై అవగాహన లేని కొంత మంది అధికారులను ప్రత్యేక అధికారులుగా తాత్కాలికంగా నియమించడం వల ్ల గ్రామాలలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో వీధులు అపరిశుభ్రంగా మారి మురికి కాలువలల్లో పూడిక పెరిగిపోయి పారిశుద్ధ్యం లోపించి అనేక గ్రామాల్లో దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు, డెంగ్యు, చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియాలు సోకి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు గ్రామాలలో పారిశుద్ ్యం లేక మరోవైపు జ్వరాలు వ్యాపించి వైద్య సేవలు అందక అనేక మంది ఇప్పటికే మృత్యువాత పడ్డారు. చాలా మంది విష జ్వరాలు సోకి ఆస్పత్రుల బెడ్ల మీద చికిత్స పొందుతున్న పరిస్థితులు ఉనా ్నయి.

## యాదగిరీషుడి దర్శన భాగ్యం అద్భుతం

మొదటి పేజీ తరువాయి







మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అఖండ జ్యోతి దీపారాధన చేసి మొక్కు టెంకాయ సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా గవర్నర్ ఆలయంలోనికి ప్రవేశించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామివారి అంతరాలయంలో అర్చక ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గవర్నర్‌కు మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవా దాయ శాఖ కమిషనర్ గవర్నర్‌ను శాలువాతో సత్కరించారు. కార్య నిర్వహణ అధికారి స్వామివారి మెమొంటోను అందజేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, బి.నర్సింహ్మ మూర్తి స్వామివారి ప్రసాదాన్ని గవ ర్నర్‌కు అందజేశారు. అనంతరం మీడియాతో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ.. తాను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ్మస్వామివారిని దర్శించు కోవడం చాలా ఆనందంగా ఉందని, మర్చిపోలేని అనుభూతి పొందానని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. మళ్లీ ఒకసారి స్వామివారి దర్శనానికి వస్తానని అన్నారు.

## మహిళలకు కనీస భద్రత కరువైంది

*దమ్మపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:*

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళు కావస్తున్నా దేశంలో మహిళలకు కనీస భద్రత కరువైందని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మందలపల్లిలో జరిగిన ఐద్వా మండల 2వ మహాసభకు హాజరైన ఆమె మాట్లాడారు. పాలకులు అమలు చేస్తున్న రాజకీయ, ఆర్థిక సామాజిక విధానాలు మహిళలపై తీవ్రమైన ప్రభావం చూపు తున్నాయని అన్నారు. దీంతో మహిళలను తిరోగమనం వైపు నడిపి స్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ధరలను నియంత్రించక పోవడంతో సరైన పౌష్టికాహారాన్ని మహిళలు తీసుకోక పోవడం వలన మానసికంగా కృంగిపోతున్నారని ఇటువంటి తరుణంలో దేశం ఎలా ముందుకు పోతుందని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని రాజ్యాంగంలో పేర్కొన్న ఉచిత విద్య, వైద్యం అందించాలని, యువతకు ఉద్యోగ కల్పన కార్యక్రమంలో రామలక్ష్మి, సీత, కుమారి, జయ, వెంకటమ్మ, రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిక్కేరువాగులనే వలిచేసిన ఇసుక తరలింపులు

మొదటి పేజీ తరువాయి

జీవన పోరాటాన్ని ముందుకు నడుపుతున్నారు. నిత్యం కరవు రక్కసితో కొట్టుమిట్టాడే ఆలేరు నియోజకవర్గం పరిధిలోని పల్లె ప్రజానీకానికి ఇసుక తరలింపుతో బిక్కేరువాగులన్నీ ఎడారిగా మారి వ్యవసాయ భూములన్ని సాగునీరు లేక పడావు భూములుగా నేడు దర్శన ఇవ్వాల్సిన దుస్థితి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉండగా ఆత్మకూరు మండలంలోని మోరిపిరాల, మోదుగుంట రహీంఖాన్ పేట, ఖాపురాయిపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు గుండాల మండలంలోని అనంతారం, పల్లెపహాడ్, పారుపల్లి, సుద్దాల, బ్రహ్మణపల్లి, అంబాల, వంగాల, వస్తాకొండూర్, బండ కొత్తపల్లి గ్రామాలతోపాటు మోత్కూర్ మండలం సదర్శాపురం, పాటిమట్ల, జానకీపురం, చౌళ్లరామారం, చిర్రగూడ్డూరు, కొండగడప తదితర గ్రామాల రైతులు నేడు భూగర్భ జలాల అడుగంటి పోవడంతో వరుణ దేవుడు కరుణించకపోవడం ఒక ఎత్తైతే



వాగులో ఉన్న ఫిల్టర్ బోర్లు నీళ్లు లేక ఎండిపోవడంతో పోసిన నారు మడులన్నీ బీటలు బారి ఎండి పోవాల్సిన దుస్థితి నెలకొన్నది. కాగా ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో గత దశాబ్ద కాలంగా ఆలేరు నుంచి వయా మోత్కూర్ మీదుగా తిరుమలగిరి వైపు ప్రవహించే బిక్కేరు వాగులో నుంచి ఇసు కాంట్రాక్టర్లు ఇసుకను అడ్డగోలుగా తరలించడంతో నేడు బొందలుగా మారడంతో ఎడారి ప్రాంతంగా దర్శనమిస్తుంది. మోత్కూర్ బిక్కెరివాగు రాజధాని సమీపంలోనే ఉండడంతో కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిబంధనలను తుంగలో తొక్కుతూ అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి బిక్కేర్ వాగుల నుంచి ఇసుకను భారీ ఎత్తున తరలించడంతో నేడు పచ్చని పంట పొలాలకు సాగునీరు అందించాల్సిన వాగులు నేడు చుక్క నీరు లేక ఎడారిగా మారిన సంఘటనలు ఈ ప్రాంతంలో అనేకం ఉన్నాయి. ప్రధానంగా మోత్కూరు నుంచి ప్రవహించే బిక్కేరు వాగునే నమ్ముకొని వేలాది రైతు కుటుంబాలు బతుకు పోరాటం సాగిస్తున్నారు. ఇప్పటికే గుండాల మండలంలోని బండ కొత్తపల్లి, వస్తా కొండూరు, వంగాల, అంబాల, పారుపల్లి, అడ్డగూడూరు మండలంలోని చౌళ్ల రామారం, జానకిపురం, చిర్ర గూడూరు, మోత్కూరు మండలం సదర్శాపురం, పాటిమట్ల, కొండగడప, జామ చెట్ల బావి తదితర గ్రామాలకు సమీపము నుంచి ప్రవహించే బిక్కిరివాగ్ నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలింపులు జరగడంతో నేడు జలాశయాలు పాతాళానికి పడిపోయి పచ్చని పంట పొలాలు నేడు బీడు భూములుగా మారాయి. ఇంతటి కరువు దుర్భిక్షతతో కొట్టుమిట్లాడుతున్న వ్యవసాయ రైతంగానికి బాసటగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాలు నేతల్లో కొంతమంది మరో మారు ఇసుక తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వంత పాడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇసుక రవాణా జరిగినందుకే ఇక్కడి ప్రజానీకం విలక్షణమైన తీర్పు ఇచ్చారన్న వార్తలు వెలువడిన వాతావరణాన్ని మరవకముందే మరోమారు అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల మండలాల పరిధిలోని గ్రామాల మధ్య నుంచి ప్రవహించే బిక్కేరువాగు నుంచి ఇసుక తరలించేందుకు కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్న రన్న సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక తరలింపులకు ఎటువంటి అనుమతులు ఇవ్వొద్దంటూ నేరుగా జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించడంతో ఇసుక తరలించే ప్రయత్నాలు నిలిచిపోయాయి. దీంతో ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫలించిన పోలీసుల వ్యూహం.....రైతుల హర్షం

- ఎట్టకేలకు దొరికిన మోటర్ల దొంగలు
- చోరికి గురైన 71 మోటర్లు రికవరీ..
- దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు
- ఎస్ఐ చలికంటి నరేష్

*గరిడేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

మండలంలో గత కొంతకాలం నుంచి వ్యవసాయ విద్యుత్ మోటార్లు దొంగతనానికి గురై రైతులు బెంబేలెత్తారు. చిన్న,సన్న కారు రైతులకు సంబంధించిన వ్యవసాయ మోటార్లు చోరికి గురి కావటంతో తీవ్రంగా నష్టపోయారు. వరుస దొంగతనాలతో రైతుల ఇబ్బందులను సవాలుగా తీసుకున్న పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టడంతో ఎట్టకేలకు 3నెలల అనంతరం మోటర్లు చోరి చేసిన దొంగలను పట్టుకున్నారు. దొంగలను పట్టుకున్న విషయం తెలుసుకున్న మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో 65మంది రైతులకు సంబంధించిన సుమారు 5లక్షల విలువగల విద్యుత్ మోటర్లను పోలీసులు దొంగల నుంచి రికవరీ చేశారు. మండలంలోని సర్వారం, గరిడేపల్లి, గడ్డిపల్లి, తాళ్లమొల్కాపురం, కుతుబిషా పురం, కొత్తగూడెం, కట్టవారిగూడెం,రంగాపురం తదితర గ్రామాలకు చెందిన రైతుల పొలాల వద్ద ఉన్న విద్యుత్ మోటర్లు దొంగిలించారు. రైతులు ఈ దొంగతనాలపై పోలీసులకు పిర్యాదు చేయడంతో ప్రత్యేక కేసుగా పరిగణించి నిఘా పెట్టారు. కాస్త ఆలస్యమైనప్పటికి ఎట్టకేలకు మోటర్ల దొంగలను పట్టుకోవటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. మూడునెలల పాటు పోలీసుల పడ్డ కష్టం ఫలించడంతో అటు పోలీసులు, ఇటు రైతులకు ఊరట లభించి నట్లయ్యింది. రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని ఈకేసులో హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు,గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ పోలీసు సిబ్బంది చొరవతో దొంగలను అరెస్టు చేయడం పట్ల బాధిత రైతులు హర్షం వ్యక్త



చేశారు. తాళ్లమొల్కాపురం,గడ్డిపల్లి, కీతవారిగూడెం గ్రామాలకు చెందిన బాధిత రైతులు రాతికింది కిరణ్, గుండు వెంకటేష్,మంగళగిరి వెంకన్న,కారింగుల నాగయ్యలు మాట్లాడుతు మోటర్ల విషయంలో త్వరితగతిన నష్టపరిహారం అందేవిధంగా పోలీసులు కృషి చేయాలని కోరారు.

### దొంగతనాలపై ప్రత్యేక నిఘా : ఎస్ఐ నరేష్



మండలంలో వ్యవసాయ విద్యుత్ మోటర్లు, ఇతర దొంగతనాలు జరగకుండ ప్రత్యేక నిఘా పెట్టినట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. దొంగతనాలు జరగకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. దొంగతనాలను అరికట్టే విషయంలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## నాగారంలో వృద్ధుడిపై కోతుల దాడి

*నాగారం 27 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంలో వృద్ధుడిపై కోతులు దాడి చేసిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జంగిడి నర్సయ్య కిరాణం షాపు వద్దకు వెళ్లి వస్తుండగా కోతులు ఆకస్మాత్తుగా ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి. ప్రభుత్వం స్పందించి కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జిట్టాను పరామార్శించిన ప్రభుత్వ విప్, ఎంపీలు

*బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త*



అనారోగ్యం కారణంగా గత కొది రోజులుగా బాదపడుతూ హైద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు ఆస్పత్రిని సందర్శించి పరమార్శించారు. అనంతరం జిట్టాకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదే విధంగా జిట్టా బాలక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించి మనోధైర్యం కల్పించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై, జరుగుతున్న దాడులను ఖండిస్తూ బంద్

*నాగార్జునసాగర్ 27 ప్రభాతవార్త*

బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా మంగళవారం నందికొండ హిందు ఐక్యత ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. హిల్ కాలనీ, సిద్ధార్థ హోటల్ నుండి కెనాల్స్, మెయిన్ బజార్, బస్టాండ్ మీదుగా, పైలాన్ గాంధీ బజార్, బైపాస్, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి హిల్ కాలనీ, పైలాన్ కాలనీలలోని అన్ని స్కూళ్లను షాపులను, హోటల్స్ బంద్ చేశారు. నందికొండ కౌన్సిలర్ హిరేకార్ రమేష్ జీ, కొమ్ము రాందాస్, గణేష్ తంగరాజు, ముడావత్ లక్ష్మణ్ నాయక్, ఎర్రబోయిన రాజు నిర్వహించిన కార్యక్రమంలో హిరేకార్ రమేష్ జీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేస్తూ



మహిళలపై అత్యాచారాలు చేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని అదేవిధంగా హిందు దేవాలయాలను ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, దాసరి హనుమంతు, చేరుపల్లి శ్రీనివాస్, చారి, ఆత్మకూరు రమణయ్య, భజరంగ్ దళ్ యువత మణిదీప్, చేరుపల్లి గోపి, యోగేష్, కోమల్, ముత్తుష్, హోమ్‌కార్, లక్ష్మణ్, శ్రీనివాస్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో సిమెంట్ బేంచీల అందజేత

*బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త*



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో డా॥పద్మజా సంతాన సాఫల్య కేంద్రం, హబ్సీగూడ హైద్రాబాద్ వారి సౌజన్యంతో కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సమకూర్చిన ఐదు సిమెంట్ బేంచీలను మంగళవారం అందజేశారు. ఈ కార్యర్కమంలో క్లబ్ మాజీ ధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, డా॥శ్రావణ్‌కుమార్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 27:*



బోయగూడెం గ్రామానికి చెందిన కర్నాటి కవిత లింగారెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహాకారంతో 48వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం టీఎస్ యుటీఎఫస్ జిల్లా ప్రదాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేశారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యుల అర్థిక సహాయం కోసం తోడ్పాటు నందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, దాస వెంకన్న, జిల్లా కార్యదర్శి వడ్త్యా రాజు, మన్నెం వెంకటేశ్వర్లు, మచ్చ సునీత, చింతపల్లి రవీందర్, అంజయ్య, ఇస్రం చంద్రయ్య, సైదులు, అక్కయ్య బాబు, షాబుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుదియా రాజులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు, సంక్షేమ హాస్టల్స్ సంరక్షణకై సమరభేరి సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా 600 కిలో మీటర్లు ఆరు రోజుల పాటు నిర్వహిండం జరుగుతుంది. మంగళవారం బీబీనగర్‌కు వచ్చిన సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల పాటు పాలించిన బిఆర్ఎస్ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఫ్రభుత్వం కాల యాపన చేయకుండా ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత పటిష్టవంతం చేసి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. తక్షణం విద్యాశాఖా మంత్రిని ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాలను మెరుగుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. జాంగీర్, కల్లూరి మల్లేశం, వనం రాజులు మద్దతు పలుకగా, మేడబోయిన మమత, వేముల నాగరాజు, రాహుల్, పవన్, శ్రీనివాస్, కార్తీక్, మహేష్, నరేందర్, సాయి తదితరులున్నారు.



## పంట సాగుపై రైతుకు మెలుకువలు

*చొప్పదండి ప్రభాతవార్త:*



రైతులు పండించే పంటలపై శాస్త్రవేత్తలు మెలుకువలను తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ కమీషనరేట్ ప్రొఫేసర్ జయశంకర్‌వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు పంటల సాగుపై మెలుకువలను వివరించారు. వీడియో కాన్ఫరేన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు అందించారు. రైతులు పాటిస్తే దిగుబడిని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాధికారి వంశీకృష్ణ,విస్తరణ అధికారి రమ్యజ్యోత్స్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

# టైలర్ మృతి పట్ల సంతాపం

నడిగూడెం, ఆగస్టు 26, (ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ టైలర్ సర్దార్ మృతి బాధాకరమని సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరి గౌరీ శంకర్ అన్నారు. సోమవారం నడిగూడెంలో అకస్మికంగా మృతి చెందిన సర్దార్ మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. నడిగూడెం గ్రామ వాసిగా జూలూరు గౌరీశంకర్ తన చిన్న నాటి మిత్రులు, నింటి పక్కనే సోదర భావంతో కలిసిమెలిసి ఉన్న సర్దార్ కుటుంబంతో తనకున్న స్నేహభావాన్ని గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కుటుంబ సభ్యులుగా ఉండే వారిమన్నారు. సర్దార్ ఆత్మకు శాంతి కలగాలన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నడిగూడెం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి.ఖలీల్ అహ్మద్, జూలూరు వెంకటాచారి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలు

నడిగూడెం, ఆగస్టు 26, (ప్రభాతవార్త):

మండల స్థాయిలో 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు. జిల్లా విద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. డస్ కో ఎడ్యుకేషన్ ఇన్ స్కూల్స్ హెల్ప్ టు ఎచీవ్ బెటర్ జెండర్ ఈక్వాలిటీ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్ ఎడ్యుకేషన్ మస్ట్ ఇంక్లూడ్ ఒకేషనల్ ట్రైనింగ్ అనే అంశంపై డిబేట్ పోటీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు ఉదయం 10 గంటలకు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీలు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు ముగియనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారుతో పాటు ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హులన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటుకోవాలన్నారు.

# మండలంలో కృష్ణాష్టమి వేడుకలు

నడిగూడెం, ఆగస్టు 26, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నడిగూడెం, సిరిపురం, వల్లపురం, తెల్లబెల్లి, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, తదితర గ్రామాల్లో ఉట్ల పండుగ నిర్వహించారు. యాదవులు పెద్ద ఎత్తున ఉట్ల పండుగలో పాల్గొన్నారు. పోటీలు పడి ఉట్లు కొట్టారు. నడిగూడెం శ్రీ కోదండరామస్వామి, సిరిపురం, రత్నపురం, వేణుగోపాలపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల్లో ఉట్ల పండుగలో పాల్గొన్నారు. కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# సీపీఎం పార్టీ కోసం అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిది

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

మునగాల ప్రభాతవార్త:

సీపీఎం పార్టీ అభివృద్ధి కోసం మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ కోసం కామ్రేడ్ ముదిరెడ్డి అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముదిరెడ్డి అనసూర్యమ్మ కుటుంబాన్ని వారు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరామర్శించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సీపీఎం గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతులకు నిధులు విడుదల చేయాలి

నడిగూడెం, ఆగస్టు 26, (ప్రభాతవార్త):

మండలంలోని మేజర్ కాలువల మరమ్మతులకు నిధులు విడుదల చేసి చివరి భూములకు నీరు అందేలా చూడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు కోరారు. 13బి కొమరబండ మేజర్ కాలువ మరమ్మతులకు మాత్రమే నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. 14ఏ కొత్తగూడెం, 14బి అబిలారం మేజర్ కాలువల మరమ్మతులకు నిధులు విడుదల చేయలేదన్నారు. కాల్వల చివరి భూములకు నీరందకపోవడంతో రైతులు వరి సాగు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత సంవత్సరం కూడా నీరందక వరి సాగు చేయలేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారన్నారు. మండలంలోని ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరందడం లేదన్నారు. మండలంలో నాలుగు ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందాలంటే మరమ్మతులు జరిపించేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ఎల్ 34, 35, 36 తదితర ఎత్తిపోతల పథకాలు మండలంలో ఉన్నప్పటికీ పూర్తిస్థాయి మరమ్మతులు జరిపించి చివరి భూములకు నీరందేలా చూడాలని వీరాంజనేయులు కోరారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

కోదాడ ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పైడిమరి సత్యబాబు, కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను పట్టణంలో గడపగడపకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో తగిన గుర్తింపునిస్తామని, పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, త్వరలోనే మళ్లీ మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కుక్కడపు బాబు, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు, తుమ్మలపల్లి భాస్కర్, కర్ల సుందర్ బాబు, మామిడి రామారావు, హాజీ నాయక్, సాదిక్, మజాహార్, ఉపేందర్ గౌడ్, చీమ శ్రీను, నాగరాజు, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని 4వ అంగన్వాడీ సెంటర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి బాల బాలికలు ప్రదర్శించినటువంటి కృష్ణుడు గోపికల వేషధారణలు పలువురు చూపరలను ఎంతగానో కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్ సంధ్యారాణి, ఆయా రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# మొక్కలు నాటి సంరక్షించాలి

నడిగూడెం, ఆగస్టు 26, (ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంట వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, నోసిన కిరణ్, కాసాని గోపి నాథ్, దున్న నిరంజన్, చిలక రమేష్, గుండు వెంకన్న, నరహరి పాల్గొన్నారు.

# ఉమెన్స్ అండర్ - 19 క్రికెట్ లీగ్‌కు కోదాడ క్రీడాకారిణి

కోదాడ ప్రభాతవార్త:



ఉమెన్స్ అండర్ - 19 క్రికెట్ లీగ్‌కు పట్టణానికి చెందిన వచ్చిపాల మహేశ్వరి ఎంపికైనట్లు కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిఖ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో నిర్వహించిన ఉమెన్స్ క్రికెట్ లీగ్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 27 నుండి హైదరాబాద్‌లో జరిగే ఉమెన్స్ అండర్ 19 క్రికెట్ లీగ్‌లో పాల్గొంటుంది అని తెలిపారు. మహేశ్వరి ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్తపల్లి సురేష్, ఖాజమీయ, దుర్గయ్య, సురేష్, జబ్బార్, శ్రీకాంత్ తదితరులు అభినందనలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

కోదాడ ప్రభాతవార్త:



నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశానుసారం మంగళవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న మహమ్మద్ ఏజాజుద్దీన్‌కు మద్దతుగా కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాయంత్రం 5:300 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్స్, పట్టణ ముఖ్య నాయకులు, మునిసిపల్ పరిధిలోని 35 వార్డుల ఇంచార్జులు అందరూ ఇట్టి సన్నాహక సమావేశంకు హాజరుకావాలని కోరారు.

# ఎయిమ్స్ ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలి





: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాట్రోత్ హుస్సేన్ నాయక్

**బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త** బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాల నియామకంలో రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాట్రోతు హుస్సేన్ నాయక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఉద్యోగులు, మేనేజ్‌మెంట్‌తో వేర్వేరుగా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ లో నియమించే ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ కేసులను తీసుకోవాలన్నారు. ఎమర్జెన్సీ సేవలకు సంబంధించి కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కల్పిస్తామన్నారు. ఎయిమ్స్ ఆస ్పత్రి భవనాలు పూర్తి కాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి అభివృద్ధిలో చాలా ఇబ్బందికరంగా ఉన్నదన్నారు. ఇరుకు గదుల్లో రోగులకు చికిత్స అందించడం బాదాకరమన్నారు. రోగులకు కనీస సౌకర్యాలు లేకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోని భవనాల సకాలంలో పూర్తి చేయడం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లోని సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి నివేధిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. క్యాంటిన్‌లో ఆహారంలో నాణ్యత లోపం ఉందని, తనకు ఫిర్యాదులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డా॥ వికాస్ బాటియా, అధికారులు, ఎయిమ్స్ సిబ్బంది, ఉద్యోగులు తదితరులున్నారు.

# సమాజ హితం కోసం వార్తలు రాసే వాడే జర్నలిస్టు

: ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త** సమాజ హితం కోసం వార్తలు రాసే వారే జర్నలిస్టు అని ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపురంకు వచ్చిన సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు పూలబోకేలు, షాలువాలను వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులను కొనుగోలు చేసిన వారు ఎలా జర్నలిస్టులు అవుతారని, నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం కోసం దృష్టి సారించారన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న, పెద్ద పత్రికల మధ్య ఉన్న సమస్యలు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల వంటి వాటిపై స్పష్టతను ఇవ్వబోతామన్నారు. గతంలో కొందరు వార్తలు రాయకుండానే జర్నలిస్టులుగా చలామణి అవుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం 700 కోట్లతో ఆరోగ్యశ్రీ పథకంలో బకాయిలు పెట్టినందున ప్రైవేటు ఆస్పత్రులు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి బాకాయిలు చెల్లించనుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, బచ్చునగోని గాలయ్య, తదితరులున్నారు.

# ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేటలో కృతజ్ఞాతాభినందన సభ

మాట నిలబెట్టుకున్న ప్రియనేస్తం ట్రస్టు
రూ 80 వేలతో మూత్రశాలల నిర్మాణం
నేడు హెచ్.ఎంకు హ్యాండోవర్ చేస్తున్న వైనం
విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు,
ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలి
పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి

**వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు, జెయు అలుమ్ని అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్‌ల ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో సౌకర్యాలు కల్పిస్తూ హరిజన గిరిజన, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నారు. గిరిజన గూడాలలో విద్యార్థులకు విద్యాభివృద్ధులు నేర్పేందుకు ఏకంగా కొన్ని గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేసి టీచర్‌ను నియమించి వారి అభ్యున్నతికి ఎంతగానో పాటుపడుతున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 48 మంది 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యాను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతుండే వారు. పాఠశాల ఆవరణ దాటి చెట్లలో మూత్ర విసర్జన చేసేవారు. పాములు, తేళ్లు తిరిగే ప్రాంతాలో విద్యార్థులు బురదలో వెళుతుంటే ఏమైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. ఈ క్రమంలో స్థానిక వార్త విలేకరి శ్రీమతి పెండ్యాల ఇందిరా దేవి, విద్యార్థుల సమస్యను పత్రికాముఖంగా కథనం ప్రచురించారు. దీనిని చూసి స్పందించిన పింగిలి నాగరాజు చలించి పోయి ఆ మరుసటి రోజున పాఠశాలకు విచ్చేసి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో తన ప్రియనేస్తం ట్రస్టు ద్వారా మూత్రశాలలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజు నుండే కంటైనర్ టైప్ మూత్రశాలలు నిర్మించి ప్లాట్ ఫాం ఏర్పాటు చేసి టైల్స్ కూడా అమర్చారు. వీటంతటికి సుమారు రూ. 80 వేలు తన స్వంత ఖర్చులు, కొంత మంది దాతల సహకారంతో నిర్మించారు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మూత్రశాలలను హ్యాండోవర్ చేయనున్నారు. కావున విద్యార్థుల తల్లిదుల్రు, గ్రామపెద్దలు, అధికారులు విధిగా సకాలంలో హాజరు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు గురుకుల విద్యార్థులు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవంపల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.యాదగిరి మంగళవారం తెలిపారు. జిల్లాస్థాయి యోగా పోటీలో పాఠశాలకు చెందిన పి.సాయికృష్ణ, ఎన్.ఆదిత్య, బి.హరిత్‌రామన్, పి.దీపక్, టి.హర్షిత్‌బాలాజీ, జె.అశ్విత్, కె.అభిషేక్, కె.అక్షయ్‌కుమార్, కె.రంజిత్, డి.సాత్విక్, పి.అక్షిత్, బి.అంజనిప్రసాద్, సిహెచ్.మనోహర్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ యాదగిరి, జనగన్నాథం, రజియాబేగం, పీఈటీ శివ, శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.



# హైడ్రా లాగే మనకు కావాలి వాడ్రా

–ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని హైడ్రా వ్యవస్థలాగే వరంగల్ నగరానిఇ వాడ్రా వ్యవస్థను కోరుతూ హన్మకొండ టిజిఓ భవనంలో ఫోరంఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో పౌర సంఘాలు,మేధావుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అస్తవ్యస్త విస్తరణ,చెరువులు, నాలాలలో వెలసిన అక్రమ నిర్మాణాలు నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేసి వరదల వంటి పెను విపత్తులకు కారణమవుతుందన్నారు. వరంగల్ నగరంలో చెరువులు,నాలాలు ఆక్రమణలకు గురయ్యాయనీ,ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ వరంగల్‌కు అవసరముందన్నారు. వరంగల్ నగర ప్రత్యేక పరిస్థితులకనుగుణంగా వాడ్రా లో నిబంధనలు పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో తిరునహరి శేషు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు, పెరుమాళ్ల లక్ష్మణ్, శ్రవణ్ కుమార్, వేణు, ప్రో.విజయబాబు, అనుమాండ్ల విద్యాసాగర్, జి.యాదగిరి, రాజ్మోహన్ రావు, మండల పరశురాములు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

# సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గబ్బేట బాబు

రాయపర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :



వర్ధన్నపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్‌రావును కాంగ్రెస్‌పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మండల నాయకులు ఉల్లెంగుల యాదగిరితో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కందికట్ల రాజయ్య, చెడుపాక యాకయ్య, జలగం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొంకపాక గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం కార్యక్రమం

పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త



వరంగల్ సిపి ఆదేశాల మేరకు మంగళవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గంజాయి, డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి పాటల ద్వారా నేరరాహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే అవగాహన కల్పించామని పర్వతగిరి ఎస్ఐ తెలిపారు.

# బీజేపీ సభ్యత్వంలో ప్రతీ నాయకుడు భాగస్వామ్యం కావాలి

## -మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వంలో ప్రతీ నాయకుడు భాగస్వామ్యమై టార్గెట్‌ను పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీగార్డెన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సెప్టెంబరు 1నుంచి దేశవ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో అతిపెద్ద దేశం



భారతదేశం అని, అందులో బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అన్నారు. బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతీ ఆరుసంవత్సరాలకు జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 1వ తేదీన ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతీ బూత్‌లో ప్రతీ కార్యకర్త 200సభ్యత్వాన్ని నమోదు చేయాలని, రాష్ట్ర మొత్తంలో 50లక్షల సభ్యత్వాన్ని టార్గెట్‌గా నిర్ణయించుకున్నారని, ప్రతీ నాయకుడు ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో ప్రతీ వర్గాన్ని దళిత గిరిజన మైనార్టీ, రైతులు, నిరుద్యోగులు, యువత ఇలా ప్రతీ ఒక్క వర్గాన్ని చేర్చాలని తెలిపారు. బీజేపీ పార్టీ గతంలోనే సభ్యత్వ నమోదులో ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం కలిగిన పార్టీగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించుకుందని, ఈసారి మరింత సభ్యత్వాన్ని పెంచి ప్రతీ వర్గానికి చేరువై సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. రాబోయే కాలంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసంతో పనిచేయాలని ఈసందర్భంగా కార్యకర్తలను కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏఈవో రైతులకు అందించిన సేవలు మరువలేనివి

*పాలకుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



మండలంలోని ఈరవెన్ను గ్రామంలో గత ఎనిమిదేళ్లుగా ఏఈవో శ్రావణి రైతులకు చేసిన సేవలు మరువలేనివని ఈరవెన్ను కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ పేర్కొన్నారు. ఏఈఓ శ్రావణి బదిలీపై తాటికొండకు వెళ్లిన సందర్భంగా ఈరవెన్ను రైతువేదికలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ శ్రావణి రైతులకు నిత్యం అందుబాటులో ఉండేదని తెలిపారు. సమయాభావం అంకితభావంతో విధులు నిర్వర్తించారని గుర్తుచేశారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నూతనంగా ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన దీపక్‌ను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్‌రెడ్డి, నాయకులు ఏదునూరి మదర్, అనంతుల వెంకటేశ్వర్లు, అనుముల రమేష్; పొన్నాల రవి, తుడుసు మల్లేశ్, ఎల్లస్వామి, ఇస్తారి, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*దేవరుప్పుల, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలను గోపికల రూపంలో, శ్రీకృష్ణుడి వేషధారణలతో ముస్తాబు చేసి కృష్ణుడు చెట్టు ఎక్కించి గోపికలు ఆటపట్టించినట్లుగా పాటలు, ఆటలతో అలరింప చేశారు. అంగన్‌వాడీ టీచర్ గొడిశాల శోభా రాణి, ఆయమ్మ యాదమ్మ, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలోని మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు కృష్ణుడిగా, గోపికమ్మల వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలతో ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరైన చిన్నారులను చిన్నికృష్ణుడిగా, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. అదేవిధంగా చిన్నికృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టికొట్టే కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు అటుకులు, కొబ్బరి చేగోడిలు, లడ్డూలను పంపిణీచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ బి.పూర్ణిమ, వేముల స్వర్ణలత, సింగారపు రజిత, ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పలు ఆలయాలలో శ్రీకృష్ణుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషధారణలతో ప్రత్యేకంగా అలంకరించి ఉట్టికొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు కృష్ణుడిగా, గోపికమ్మల వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలతో ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా చిన్నారులకు బహుమతులను కూడా అందచేశారు. తరిగొప్పుల



మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతామందిరం నుంచి శ్రీకృష్ణుడి శోభయాత్రను సోమవారం భక్త కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామ ఏకోపాధ్యాయ పాఠశాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**– జనగామ గీతాశ్రమంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..:**

జిల్లాకేంద్రంలోని గీతాశ్రమంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవాలయ అధ్యక్షులు కొడిపాక ప్రభాకర్ సమోంలో ఆలయ పూజారి ప్రత్యేకపూజలు నర్వహించగా అనంతరం ఓంసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వందమంది విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికా వేషధారణలతో పాల్గొని భగవద్గీత శ్లోకాల పఠనం చేశారు. మైత్రేఈ నృతయ అకాడమీ సుకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో కన్నుల పండువగా నిర్వహించారు. రవికాంత్ వ్యాఖ్యనం చేయగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్తులకు బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు బాలరాజు, నాగరాజు, దశరథం, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఫాసిస్ట్ శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలి

*పాలకుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*




తెలంగాణలో ఫాసిస్ట్ శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి అన్నారు. దేశాయిపేటలోని కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా మూర్తి పాల్గొని మాట్లాడారు. సమిషిట పోరాటాలతో మతత్వాన్ని నిలువరించాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఫెయిల్యూర్ అయితే దాని స్థానంలో బీజేపీ వచ్చే అవకావం ఉందన్నారు. హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని, పర్యావరణాన్ని సహజ వనరులను కాపాడాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటీలోకి నూతనంగా అక్కనపల్లి యాదగిరి, గుమ్మడిరాజుల సాంబయ్యను తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, రజిత, వీరునాయక్, కుమార్ పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



వినాయకచవితిని పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, వినాయక నిర్వాహకులు నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని, అనుమతి తీసుకొని మండపాలకు సంబంధించిన ప్రతీ అంశాన్ని ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సామరస్యంగా నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనగామ రూరల్ పరిధిలోని లింగాలఘణపురం రఘునాథపల్లి, చిల్పూరు మండలాల పరిధిలోగల ప్రజలు నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. సమావేశంలో స్థానిక ఎస్ఐ నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

*రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి కోశాధికారి లయన్ కోళ్లరాజుగౌడ్ పెళ్లిరోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్, కార్యదర్శి ప్రదీప్‌కుమార్, కోశాధికారి కోళ్లరాజుగౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు అనిల్‌కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులు వారి జన్మదినం, పెళ్లిరోజుల్లో ఏదేని ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు తూచ తప్పక పాటిస్తుండడం హర్షించదగిన విషయం అన్నారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్, రహీంపాషా, శ్రీనివాస్, కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కన్నయ్య జన్మదిన వేడుకలు

-పలు పాఠశాలల్లో వేశాదారణలతో

## చిన్నారుల ప్రదర్శనలు

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నర్సంపేట పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పిల్లల చేత ఉట్టి కొట్టించడం



జరిగిందని ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పశికంటి రమేష్, కరస్పాండెంట్ నవిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

-గీతాంజలి పాఠశాలలో....

నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో గల గీతాంజలి ఇంగ్లీషుమీడియం హైస్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ వేడుకలలో సుమారుగా 150మంది విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేశాదారణలో వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ గోపికల వేశాదారణలో ఉన్న విద్యార్థులు నృత్యాలతో అందరిని అలరించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, రాధా, పూర్ణచందర్, రాజు, మహేష్, అజయ్, వీరన్న, రాజగౌడ్, శ్రీలత, లత, చందన, రజిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

-విజడమ్‌పాఠశాలలో....

విజడమ్ ప్రీస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావెద్,



ప్రిన్సిపాల్ ఫహీంసుల్తానా కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేశాదారణలో అలరించారు. 120మంది విద్యార్థులు వేశాదారలో నృత్యం చేస్తూ పలువురిని ఆకర్షించడం జరిగింది. చిన్నారులు అందంగా అలంకరించుకొని పాఠశాలకు వచ్చి తమ తమ ప్రావీణ్యతను చాటుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని తమ ఆనందోత్సవాలను వెలిబుచ్చారు. కృష్ణుడి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ మన భారతదేశం అన్ని మతాలకు స్వర్గం లాంటిదని, భారత దేశంలో నివసించే ప్రజలంతా కుల మతాలకతీతంగా అన్నదమ్ముల వలె కలిసి మెలసి ఉండాలని, విద్యార్థులంతా బాల్య దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపగలుగుతామని మన అందరిదీ ఒకే జాతి, అది భారత జాతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, అకాడమిక్ ఇంచార్జి హరిక, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీలత, విద్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, అనిత, రజనీకుమారి, వినీల, అస్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోమాతకు విశేష పూజలు జరిపారు. గోమాతకు షోడశోపచార పూజ చేసి పండ్లు కూరగాయలు నివేదించారు. కృష్ణ అష్టోత్తర శతనామార్చన చేశారు. శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని రుద్రాభిషేకం చేశారు. భక్తుల కోరిక మేరకు అఘోరగౌరీ పాశుపత రుద్రహోమం చేశారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి, అంజనేయస్వామికి, హనుమత్ లక్షణ సమేత సీతారామచంద్రస్వామికి గోత్రనామాదులతో అర్చన చేశారు. ఆలయ అర్చకులు శాస్త్రీ ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు, జ్యోతిష వాస్తు బ్రాహ్మ శ్రవణ్‌శాస్త్రీ పర్యవేక్షణలో పండితులు గోపాలకృష్ణమూర్తి శర్మ, నిఖిల్,



శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు, రామలింగేశ్వరసేవాసమితి సభ్యులు గన్ను సత్యం, గన్ను కృష్ణ, కిషన్, గుమ్మడపల్లి లక్ష్మీనారాయణ, బొల్ల శివకుమార్, రాజ్‌కుమార్, స్కూల్ కరస్పాండెంట్, అశోక్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గౌతమి విద్యానికేతన్‌లో....

గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. వేడుకలు పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ అనంతుల కల్పన పాల్గొన్నారు. పిల్లలు విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషంలో పాఠశాలలో హడావుడి వాతావరణం ఏర్పడింది. విష్ణువు దశావతాల్లో ఒకటైన కృష్ణుడి అవతారంలో కృష్ణుడు మానవాళికి సంబంధించిన ఎన్నో మంచి బోధనలు గీతా ద్వారా అర్జునునికి బోధించారు. ఈ బోధనలు నేటికి మనం మన సమాజంలో చూస్తూ ఉంటాం. భగవీనథత మనల్ని సరైన మార్గంలో నడిపించడానికి ఎంతగానో తోడ్పడుతుంది. మానవాళికి మార్గదర్శకంగా ఉంటుంది. కృష్ణుడు జన్మించిన శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమి రోజున కావడం వలన ఈ రోజున కృష్ణాష్టమిగా జరుపుకుంటాం ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ సామాజిక పురోగతికి పునాది

-ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

సైన్స్ సామాజిక పురోగతికి పునాది అని ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జన విజ్ఞాన వేది వరంగల్ జిల్లా ఐదవ మహాసభ నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెండెం భాస్కర్ అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్ర ప్రచారం పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా కృషి చేస్తుందని అన్నారు. సైన్స్ పరిశోధన ఫలితాలను సామాన్య ప్రజల చెంతకు తీసుకెళ్లడానికి అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. సైన్స్ లేకుండా జీవకోటి మనుగడ సాధ్యం కాదని సైన్సే మన పురోగతికి పునాది అని అన్నారు. రాతియుగం నుండి రాకెట్ యుగంలోకి పరిణామం చెందినటువంటి నేటి సమాజం అనేక మూఢనమ్మకాల భారినపడి



తిరోగమణం వైపు ప్రయాణిస్తుండడం విచారకరమని అన్నారు. నేటి విజ్ఞాన ప్రపంచంలో నివసిస్తున్న మనం మేధావులు, యువకులు, మహిళలు విద్యార్థులు సమిష్టిగా కృషి చేసి ప్రజలను మూఢనమ్మకాల నుండి విముక్తులను చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిషేధ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం ప్రతినిధుల సభ సమావేశమై వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది అధ్యక్షులుగా మోతే ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సుధాకర్, కోశాధికారిగా ఎం.అశోక్‌లు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా డా.ఎం.జయుడు, పెండెం భాస్కర్, ఉపాధ్యక్షులుగా పాచికంటి రమేష్ పి.కుమార్‌రెడ్డి, బి.శ్రావణ్‌కుమార్, ఎ.సుధాకర్‌రెడ్డి, వి.మాధవి, ఎస్.జ్యోతి, కార్యదర్శులుగా ఇంద్రసేనారెడ్డి, దుర్గావారి, బి.నరసింహ, శ్యాంసుందర్, ఏ.రాజు, ఎన్నికయ్యారు. సబ్ కమిటీ కన్వీనర్‌గా విద్యా విభాగం వి.మాధవరెడ్డి, ఆరోగ్యం డాక్టర్ శంకర్‌శాస్త్ర ప్రచారం ఎస్.సురేష్, పర్యావరణం బుర్గు నవీన్, సమత, విభాగం ఎం.మాధవి, సాంస్కృతిక విభాగం చాగంటి యాకయ్య, చెకుముఖి ఎండి.రాయబోస్, సోషల్ మీడియా ఎస్.సురేష్, సోషల్ జస్టిస్ జిజుల సాగర్, ఆడిట్ సంతోష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఎం.రమణారెడ్డి, బి.రఘుపతి, బికిరియా, పాక శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, గోక రామస్వామి, గుంటి రాంచందర్, ఎండి అలీ, జిల్లా పరిశీలకులు ఎం.వెంకటేష్, ఏ.భద్రయ్య, కొర్ర రమేష్, టి.చక్రపాణి, ప్రతినిధులు హాజరై మహాసభలకు సౌహార్ద ప్రతినిధిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.బిక్షపతి హాజరయ్యారు.

# గణపతి ఉత్సవాల ఏర్పాట్లు

నెక్కొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త



యావత్ యూత్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం తహసీల్దార్ సెంటర్లో గణపతి నవరాత్రుల ఏర్పాట్లకు భూమి పూజ చేసిన టిపిసిసి సభ్యుడు, యావత్ యూత్ గౌరవ అధ్యక్షుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కేంద్రలో యువత యూత్ సుమారుగా 30 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులను గ్రామస్తుల సహాయ సహకారాలతో వారి శక్తి కొద్ది నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉత్సవాల ఏర్పాట్లకు ఇప్పటి నుండి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ కార్యక్రమంలో యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్, యువత యూత్ సభ్యులు మోడెం సురేష్, గందం సుభాకర్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, మేరుగు విజయ్, మహమ్మద్ అన్వర్, కుసుమ చెన్నకేశవులు, పేరాల ఉపేందర్, కొల్లు హరిప్రసాద్, కొల్లు రామచంద్రారెడ్డి, జీజుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఆర్‌సి మండల అధ్యక్షుడుగా ఆవునూరి కిషోర్

నల్లబెల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షునిగా మండలంలోని పంతులపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక



చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరపూడి భాస్కర్ జిల్లా అధ్యక్షుడు నల్ల రవికుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఎన్‌హెచ్ఆర్సి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భాస్కర్, రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులు విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవును కిషోర్, మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గుమ్మడి వేణును ఉపాధ్యక్షులుగా ఉప్పల శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా హరీష్, ఎండి.యాకుబ్‌పాషా, సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు ఏ.చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూనాయక్, ఎన్నికల కన్వీనర్ కొమ్ముల శ్రీనివాస్, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల నియామకం

చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జీ కార్యదర్శులకు నియామకం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల జారీ చేసినట్లు ఎంపిడివో శ్రావణి సోమవారం తెలిపారు. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కే.రంజిత్‌కుమార్, కాల్‌నాయక్‌తండా కార్యదర్శిగా జ్యోతి, కందిగడ్డతండా కార్యదర్శిగా శ్యామ్‌ప్రసాద్, కోనాపురం, కార్యదర్శిగా ఆర్.రాజుకుమార్‌లను ఇన్‌చార్జీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వులను అందించడం జరిగిందన్నారు.

# శ్రీకృష్ణాష్టమి విశిష్టతను భవిష్యత్ తరాలకు చెప్పాలి

**-యాదవ సంఘం భవనం పూర్తికి కృషి చేస్తాం**
**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**-ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు**

*మిర్యాలగూడ, అగస్టు 26 ప్రభాతవార్త*

ప్రజలను పరిపూర్ణ జీవన విధానం దిశగా నడిపించడంతో పాటు చీకటి నుండి వెలుగులోకి రావాలన్న అంతరార్థంతో నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించాలని ప్రభుత్వ చీఫ్ విఫ్, అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)లు అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం భవనం నుండి స్థానికబస్టాండ్ వరకు సుమారు 400మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పండుగలను చేస్తూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జుననగర్‌లో గల యాదవ సంఘం నిర్మాణం పూర్తికి కృషి చేస్తామనిఎమ్మెల్యేలు వెల్లడించారు.





శ్రీకృష్ణుడికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బాలకృష్ణుడికి ఉయ్యాల సేవలు చేశారు. 90శాతంరైతులు ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లు మాట్లాడుతూ ఉట్లుకొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి,వెన్న, పాలు, పెరుగు వెలుగు (జ్ఞానానికి) ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకరావడమే శ్రీకృష్ణ జన్మాష్టమిలో ఉట్టుకొట్టే సాంప్రదాయమని, బంక మట్టిలో చర్మరోగాలు నయం చేసేటటువంటి లక్షణాలు ఉంటాయని అందుకే బంక మట్టిలో ఉట్టుకొట్టి శాస్త్రంసాంప్రదాయం రెండు కలిసి ఉంటా యనేది తెలియ జేయడమే శ్రీకృష్ణాష్టమి ప్రత్యేకత అని అన్నారు. అనంతరం పట్టణంలో యాదవులు చేసిననృత్యాలు, కోలాటాలు పలువురిని అకర్షించాయి. ఈ కార్యక్రమంలో అర్డిఓ శ్రీనివాస్‌రావు, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, డాక్టర్ మువ్వా రామారావు, పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయ, సర్నాల వెంకన్న,పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, పొదిల వెంకన్నయాదవ్, గంగుల బిక్షంయాదవ్, అశోక్, మహేష్, జొన్నలగడ్డ సాయియాదవ్, దారం మల్లేష్, జంగా లక్ష్మణ్‌యాదవ్, జంగిలి యల్లయ్యయాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, చల్లా వెంకన్న, గౌని రాజా రమేష్, లొడంగి గోవర్థన్, తరాల పరమేష్, జానయ్య, మెండె వెంకట్, చల్లా రవికుమార్, బొడ్డుబంగారు, పెద్దబోయిన వెంకన్న, ఎర్రయ్య యాదవ్, జవ్వాజి సత్య నారాయణ, చిలుకల మురళీయాదవ్, లింగరాజు, నాగార్జున, వంశీ, గణేష్, వివేక్, మంగ, లలిత, నళిని, కోటేశ్వరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రకాష్‌నగర్ 9వ వార్డులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాండు, అయిల వెంకన్న, కోల నాగరాజుముదిరాజ్, రవి, దేశిరాం, మదనాచారి, లింగయ్య,మోరబోయిన నవీన్,శ్రీను, అంజి, సురేష్, శ్రీను, ప్రవీణ్, వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల బెడద తీరేదెన్నడో..

**మొదటి పేజి తరువాయి**

మారింది. మండలంలో పలు గ్రామాలలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీటి దాడలో గాయపడిన వారికి గడిచిన ఆరు నెలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసి సుమారు 250 మందికి పైగా డోసులు అందించారు. మరికొంతమంది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు.

**రోడ్డు పక్కనే వ్యర్థాల పారబోత:**

కొన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డుకు ఇరువైపులా కోళ్ల వ్యర్థాలు వేయడంతో కుక్కలు అక్కడికి గుంపులు గుంపులుగా చేరుతున్నాయి. వీటిని



తిని కుక్కలు మరీ చెలరేగిపోతున్నాయి. కొన్ని హోటళ్లు ,తినుబండాల షాపుల వద్ద కూడా ఇష్టారాజ్యంగా వర్థ్యాలు పడేస్తుండటంతో వీటి సంచారం ఆయా ప్రాంతాలలో ఎక్కువగా ఉందని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నియంత్రణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త*

ఎస్సీల సమస్యలను పరిష్కరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని , క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన గద్దపాటి రమేష్ అన్నారు. సోమవారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకుని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేయదానికి కృషి చేస్తూనే ఎస్సీల సమస్యలను ఎప్పటికప్పుడు నాయకుల దృష్టికి తీసుకువెళతానని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్యలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, సట్టు సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, సిలివేరు గిరి, బండ పురుషోత్తం రెడ్డి, మేడి శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా కోశాధికారి పనసం వాసు , శేఖర్, శ్రీను, ధనంజయ, రమేష్, ఆంజనేయులు, రామనర్సయ్య, బత్తిని తిరుమలేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణానికి నడుం బిగించిన యువకులు

*మిర్యాలగూడ, అగస్టు 26 ప్రభాతవార్త*



వన జీవి రామయ్య స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించిన మిర్యాల గూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యువకులు..ప్రకృతి సేవా అవార్డు గ్రహీతఅవిరెండ్ల సందీప్‌కుమార్ అధ్వర్యంలో సోమవారం దామర చర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రిధర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిసరాలలో 60వేల పలు రకాలకు చెంది చెట్ల గింజలను నాటారు. గతంలో మిర్యాలగూడ పరిసరాలలో లక్ష గింజలు చల్లిన సందీప్‌కుమార్ బృందం వివిధ ప్రాంతాల్లో నేరేడు, సుబాబుల్,మామిడి, పొగడ తదితర పండ్ల జాతికి చెందిన గింజలను సేకరించి వర్షాలు పడిన వెంటనే నియోజక వర్గ వ్యాప్తంగా గింజలు చల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి పవన్, కందిగంటి రాజా, షేక్ రోహిద్, ప్రశాంత్, పవన్ తదితరులున్నారు.

# త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 26 ప్రభాతవార్త*



ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల త్రైత సిద్దాంతం ఆధ్వర్యంలో సోమ వారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి, హిందు జ్ఞానవేదిక అధ్ యక్షులు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకృష్ణ తత్వం నాటి నేటి తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. యుగాలు మారినా, తరాలు మారినా కృష్ణ తత్వం ప్రపంచానికి దికూ్ సచిలా మార్గం చూపుతూనే ఉందన్నారు. కృష్ణ తత్వం మనుషుల్లో ఆత్మస్థైర్యం, ప్రేమ, త్యాగం, సహనంను నేర్పు తుంద న్నారు. కృష్ణుడు భాగవతం, భగవద్గీతల సారం ద్వారా తనను నమ్మిన, నమ్మని వారికి తన జీవిత సత్యం ద్వారా వెలుగును చూపు తాడ న్నారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసా దాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోతు జయవాణి, కడియాల రామ కృష్ణ, వంగాల మహేష్, ఉల్లి రాము, ఎస్‌కె.సైదా, చల్లా నర్సింహా రావు, జాస్తి శివ, ముత్తవరపు శైలజ, మహిళ భక్తులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*మఠంపల్లి ఆగష్టు 26 ప్రభాతవార్త*

మండలవ్యాప్తంగా భక్తులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలవ్యాప్తంగా ఉన్న వివిధ దేవాలయాలకు ఉదయాన్నే భక్తులు చేరుకొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించు కునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమంలో యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆల యంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ఉదయం 8గం.లకు దేవాలయ అర్చకులచే పంచసూక్త విదానంగా పంచామృత అభిషేకాలు,అర్చనలు జరుగుతాయి. మధ్యాహ్నం 12.గం.లకు స్వామి వారికి నివేదనలు, భక్తులకు తీర్ద ప్రసాదాల వినియోగం, సాయంత్రం 6గం.లకు శ్రీకృష్ణ భగవానునికి విశేష ఆరాధనలు, శ్రీకృష్ణ జన్మ వృత్తాంత ప్రవచ నములు, సాయంత్రం 7గం.లకు 9 రకాల ప్రసాదములు, స్వామి వారికి నివేదనలు, భక్తులకు తీర్ద ప్రసాద వినియోగం జరుగుతుందని, 28 బుధవారం ఆలయంలో శ్రీకృష్ణ భగవానునికి విశేష ఆరాధనలు, స్వామివారికి పొన్నవాహన సేవ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు దేవాలయ ప్రాంగణంలో సాయంత్రం 7గం.లకు జరుగుతాయని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్ తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు మహదేవపురం గ్రామంలో గల రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదాద్రి స్వర్ణగిరి ఆలయంకు చెందిన మానేపల్లి విజయలక్ష్మీ రామారావు దంపతులు మానేపల్లి మురళీకృష్ణ-శ్రీలతలు స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సన్నాయి వాయి ద్యాల మధ్య తీసుకువచ్చి స్వామి వార్లకు సమర్పించారు. మహాదేవ పురంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రతి ఏటా జరిగే కృష్ణాష్టమి వేడుకలను స్వర్ణగిరి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా విశేష ద్రవ్య అభిషేకం నీరాజనం మంత్ర పుష్పములు సమర్పించారు. పల్లకి సేవలు విశేష పూజా కార్యక్రమాలను దేవాలయ అర్చకుల శ్రీమన్నారాయణ చార్యులు, జైశ్రీరామ్ గార్లచే అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు భజన సంగీత నృత్య కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ రుద్ర వెంకటేశం, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, వేణుగోపాల్, శ్రీనివాసులు, కందాడి రమణమ్మ బాల్‌రెడ్డి, టిజి.జస్వంత్ సింగ్, మునిగళ్ల కృష్ణ, వెంగళ భూపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మూల స్వామి, దండెం రవీందర్‌రెడ్డి, కరుణాకర్, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులున్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన ప్రభుత్వం

*కట్టంగూర్,ఆగస్టు 26,ప్రభాతవార్త*

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానన్నా రేవంత్‌రెడ్డి ఇవ్వాళ రైతుల నుండి బ్యాంకులకు బకాయిలు కట్టించే పని చేస్తుండని, కానీ రైతులకు న్యాయం చేసినట్టు ఏమి కనిపిస్తలేదని బిజెపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు విమర్శించారు. ఈమేరకు సోమవారం ఆయన కట్టంగూర్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రైతులను మోసప్పుచాలనే ప్రయత్నం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని, ఒక రైతు 50వేల లోన్ తీసుకుంటే వడ్డీతో 70లుఅయినా కేవలం అసలు రూ.యాభైవేలు మాత్రమే మాఫీ చేస్తున్నారు కానీ వడ్డీ రైతులతో కట్టించుకుంటున్నారన్నారు. మరి 2లక్షలు రుణమాఫీ ఏవిధంగా చేస్తున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులు ఇప్పుడు పొలం పని చేసుకునే సమయంలో పని వదులుకొని అటు బ్యాంకు పోయే సరికి రైతు ఆశలు నిరాశ అయి తున్నాయని, రైతులను ఇబ్బంది పెడితే రైతుల ఉసురు తాకుతుందన్నారు. ఇప్పటికైన సిఎం రేవంత్‌రెడ్డి ప్రతి రైతుకు వడ్డీతో సహా రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వానాకాలం సీజన్ సగం అయి పోయింది అయినా సరే రైతు భరోసా ఊసే లేదని, అర్హులైన రైతులకు రైతు భరోసా డబ్బులు ఎకరానికి 7500/- చొప్పున వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, లేని ఎడల రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని నాగరాజు, ఐతగోని శివ తదితరులు పాల్గొన్నారు.



# కరుణ దయకు ప్రతిరూపం మదర్ థెరిస్సా

## ...బిషప్ దుర్గం ప్రభాకర్

## ...రోగులకు పండ్లు పంపిణీ

*పెన్‌పహాడ్,26ఆగష్టు,ప్రభాతవార్త:*




ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కరుణామయురాలు,గొప్ప మానవతావాది సెయింట్ మదర్ థెరిస్సా 114వ జన్మదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య చేంద్రంలో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ మాదర్ థెరిస్సా ఆర్గనైజేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సిఐ వై.సురేందర్‌రెడ్డి,డాక్టర్ స్రవంతి,పెన్‌పహాడ్ ఎస్ఐ పెరిక రవీందర్ చేతులమీదుగా రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సిఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం అని సమాజానికి ఆదర్శమని అన్నారు.దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థాపించి సుమారు 45 సంవత్సరాల పాటు భారత దేశంతోపాటు ప్రపంచంలోని ఇతర దేశాలకు వ్యాపించేలా మార్గదర్శకం వహిస్తూ రోగ గ్రస్తులకు,పేదలకు అనాథలకు పరిచర్యలు చేసిందని కొనియాడారు.మదర్ థెరిస్సా పలు సంస్థలు స్థాపించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్‌స గౌరవ సలహాదారులు రెవ.డా. పి.జాన్ మార్క్ రెవ.బొక్క ఏలియా రాజు, పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.ఇంజమూర్ గాబ్రియల్, ప్రధాన కార్యదర్శి రెవ.ధరావత్ లాకు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ.డా.జలగం జేమ్స్,పెన్‌పహాడ్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.డా.దేవతోటి జాన్ ప్రకాష్, నియోజకవర్గ గౌరవ సలహాదరులు రెవ.బొక్క ఎలియారాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ ఎలక ప్రభాకర్, వర్కింగ్ ప్రసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ.డా. పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్,బ్రదర్ చెరుకు బాబురావు, పాస్టర్‌లు ఒగ్గు ప్రవీణ్,మెరుగురి రూబెన్,రెంటాల విజయలోఇ్మ, ప్రకాష్ పాల్,జాషువా, గిద్యోన్, క్రిస్టఫర్,రాజు, బచ్చలకూరి ఆనంద్ బాబు,బానోతు సుధాకర్ ఎడవెల్లి అబ్రహం,పాస్టర్ పాముల సంజీవ,బాణాల సైమన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందులకు మంత్రి పదవి ఇవ్వాలి

## - ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

*తుంగతుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

దళిత ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కాంక్షించే దీరుడు మందుల సామేల్‌కు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి పదవిలో అవకాశం కల్పించాలని ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఎనిమిది నెలల కాలంలో ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు ముఖ్యమంత్రిని కలవడం జరిగింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించిన తరువాత అన్యోన్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో 52వేల మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలోని మండలాలను కలియ తిరుగుతూ 68వేల మెజార్టీ సాధించి నందుకు అవిరామ కృషి చేశాడని పేర్కొ న్నారు. ఒక ప్రక్క తుంగతుర్తి నియోజక వర్గం మరొక పక్క యాదాద్రి మండలాల అభ్యున్నతి కోసం మంత్రి పదవిలో చోటు కల్పించాలని కోరారు. మంత్రి పదవితో రానున్న రోజుల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూర్ డిగ్రీ కాలేజీ, తుంగతర్తి డిగ్రీ కాలేజీ, తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు తిరుమలగిరిలో బస్సు డిపోలు, రుద్రమ్మ చెరువును రిజర్వాయర్‌గా మార్చే అవకాశంతో రైతులకు వరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి మరోమారు ఆలోచన చేసి దళిత బాంధవుడు ప్రజా సమస్యల కోసం ఆహార్నిశలు కృషి చేసే నాయకుడు ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# మాదక ద్రవ్యాల రహిత గ్రామంగా ఉండాలి

## రూరల్ ఎస్ఐ సైదా బాబు

*నల్లగొండ 26 ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాల రహిత గ్రామంగా నర్సింగ్ భట్ల ఉండాలని ఎవరైనా తెలిసి తెలియక గంజాయికి బానిసగా మారినట్లయితే నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సైదా బాబు కోరారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా సోమవారం నల్గొండ మండలంలోని నర్సింగ్ భట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని గంజాయి తీసుకున్న వ్యక్తుల ద్వారా కుటుంబానికి సమాజానికి కీడు జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ పిల్లలని వారి ప్రవర్తనను చూస్తూ ఉండాలని తెలిపారు. యువత దేశానికి భవిత లెక్క ఆదర్శంగా ఉండాలి కాని భారంగా ఉండొద్దని గ్రామ ప్రజలను యువతను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుల్ నరసింహ, స్వామి, ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు బల్లెం ప్రవీణ్‌కుమార్, సభ్యులు తిరుమల సత్యనారాయణ, ముక్కామల్ల శేఖర్, కోడి శంకర్ యాదవ్, తిరుమల శంకర్, ఎడ్ల నాగరాజు, ఎడ్ల రాము, చామకూరి అశోక్, బొల్లగాని నాగరాజు, గణేష్, నరసింహ, నవీన్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిట్టాను పరామర్శించిన మాజీ మంత్రులు, బిఆర్‌ఎస్ నాయకులు

*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త*



అనారోగ్యం కారణంగా గత కొద్ది రోజులుగా బాదపడుతూ హైద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డిని మాజీ మంత్రులు, గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటే శ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బద్దం భాస్కర్‌రెడ్డి, భువనగిరి సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమే శ్వర్‌రెడ్డిలు సోమవారం ఆస్పత్రిని సందర్శించి పరామర్శించారు. అనంతరం జిట్టాకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదే విధంగా జిట్టా బాలక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

# గీత కార్మికుల సమస్యలను తీర్చండి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త*

గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చి తమ వృత్తిని చేసుకునేందుకు సహకరించాలని మండలంలోని చిప్పలపల్లి గ్రామ ఆనికి చెందిన గీత కార్మిక సంఘం సభ్యులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు విన్నవించారు.సోమవారం ఆయన నివాసంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని సంఘంకు చెందిన భూమిలో ఈత చెట్ల చుట్టూ ఫెన్సింగ్, కరెంటు పోలు ఇవ్వాలని విన్నవించారు.దీనికి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఫెన్సింగ్ మరియు కరెంటు స్థంభాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గీత సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, అగస్టు 26 ప్రభాతవార్త*

అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానికి పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో 42వేల కోట్ల రూపాయలతో రెండు లక్షలలోపు రుణాలు తీసుకున్న రైతులందరికి రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారని, కేవలం 17వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని, సీజన్ ముగిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా అమలకు క్షేత్రస్థాయిలో అభిప్రాయాలను కూడా సేకరించాలన్నారు. ధర్నాకు జిల్లాలోని రుణమాఫీ కానీరైతులందరూ



పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, ఎల్లయ్య, రామారావు, చాంద్‌పాషా, భాషా తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై అవగాహన

## డాక్టర్ ఆర్.శంకర్

*త్రిపురారం,26ఆగష్టు,ప్రభాతవార్త:*

సీజనల్ ,అంటువ్యాధులతో పాటు వైరల్ ఫీవర్ పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు.జ్వర సర్వేలో భాగంగా సోమవాంర మండలంలోని బొర్రాయిపాలెం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటయ్య,వైద్యారోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడుతుల రక్త నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన లేకపోవడం,ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించకపోవడంతో ప్రస్తుతం దోమల వ్యాప్తి పెరిగిందని, దానితో టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలి గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని జిలాన వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ దోమల నివారణకు తీసుకోవాల్సి న చర్యలను తెలియజేసూనత జ్వర పీడితుల రక్త నమూలాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు.వీటిలో డెంగ్యూ



జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు అందుకొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరు ఉప కేంద్రాలలో 2వేల కిట్లతో పరీక్షలు నిర్వహిస్తుననట్లు తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని వైద్యానికి సిబ్బంది స్థానికంగా ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు స్థానిక సంస్థల అధికారులను ,పారిశుధ్య కార్మికులను సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. కుక్క కాటుకు ఉచిత వ్యాక్సి న్ అందుబాటులో ఉందన్నారు ఆయన వెంక పల్లె దవఖానా వైద్యులు భవాని సిబ్బంది పుష్పలత,ఆశ వర్కర్లు ,ఉన్నారు.

# ఘనంగా లంబాడీల తీజ్ పండుగ వేడుకలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణంలోని బంజారాహిల్స్ కాలనీలో సోమవారం బంజార ప్రజలు తీజ్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ ఆడబబిడ్డల పండుగ, పాడి పంటలు పచ్చగా ఉండాలని, ఆడపిల్లలకు మంచి జరగాలని, గోదమలు, శనిగలు చల్లి తొమ్మిది రోజుల నిష్టతో పూజలు జరిపి విత్తనాలు మొలకేత్తి పెద్దకాగానే తీజ్‌ను తెంపి పెద్దమనుషుల పగడిలో పేట్టి ఆనందాన్ని పంచుకుంటారు. తరువాత ఆ బుట్టలను చేరువులో నిమజ్జనం చేసి ఆ నీళ్లతో ఆడబిడ్డల కాళ్లు కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ పి.వెంకటేష్, స్థానిక కౌన్సి లర్ బానోత్ వెంకటేష్ నర్సి ంగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, బట్టు రాంచదర్, సీపీఎం



నాయకులు పాండు, రాజేష్ నాయక్, లక్ష్మిబాయి, భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థినీల ఆత్మీయ సమ్మేళనం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం 1999-2000 సంవత్సరం బ్యాచ్‌కి చెందిన విద్యార్థినీలు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం అలనాటి గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్విని, ఏ.వరలక్ష్మి, సంధ్య, రేవతి, అనిత, రాజారెడ్డి, కవిత, అర్చన, కవిత, సంధ్య, స్నేహ తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

*తుర్క పల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు. సోమవారం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై సంక్షేమ హాస్టల్లో పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా 600 కిలోమీటర్లు నిర్వహించడంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకులు మారుతున్న గాని తుర్కపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కలగానే మిగిలిపోయిందని అన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య రంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వవమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం మీద దృష్టి పెట్టకుండా విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర మండల ప్రజా సంఘం నాయకులు పోతరాజు జాంగిర్ లింగస్వామి, వెంకటేష్, మాతయ్య, బలరాం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర బృందం సభ్యులు నాగరాజు, రాహుల్, శ్రీనివాస్, కార్తీక్, నరేందర్, సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ వార్త

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మేళ్లచెరువు ఆగష్టు 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెరువులోగల 4వ అంగనా ్వడి కేంద్రంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. బాల, బాలికలు రాధా కృష్ణులేవేష ధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, లక్ష్మమ్మ, బాల, బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధార్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తా

*త్రిపురారం,26ఆగష్టు,ప్రభాతవార్త:*



ఆపన్నులకు అభయ హస్తం అందించడంతోపాటు గ్రామంలో జరిగే జరిగే పలు సామాజిక ,ధార్మిక కార్యక్రమాలలో తమ వంతు సహకారం అందిస్తామని సామాజిక కార్యకర్త మేకల వెంకట్ అన్నారు.తన తండ్రి దివంగత మాజి సర్పంచ్ మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం ఆయన గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.అందులో భాగంగా సోమవారం గ్రామానికి చెందిన ఏకలవ్య యూత్ అభ్యర్థన మేరకు త్వరలో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకల్లో డిజే బాక్సు ల కొనుగోలుకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అందుకు యూత్ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, చిరంజీవి,కోటేష్,లింగయ్య,సంతోష్, తేజ,ఆకాష్,తదితరులు ఉన్నారు.

# ఖాళీ లే అవుట్ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులేషన్ స్కీం)కు దరఖాస్తు చేసుకున్న రియల్ ఎస్టేట్ యాజమాన్యాలు ఆయా ప్లాట్లలో పెరిగిన కంప చెట్లు,పిచ్చి మొక ్కలు తొలగించి ప్లాట్ల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని మున్సి పల్ కమీషనర్ ఎస్‌కె.య్ హకూబ్ పాషా సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షా కాలంలో దోమలు విపరీతంగా పెరిగి సీజనల్ జ్వరాలు, డెంగ్యు, చికెన్ గున్యతోపాటు అంట ువా ్యధులు పెరిగే అవకాశం ఉందని, ప్లాట్ల యజమానులు వాటిని శుభ్రం చేసుకోవాలని కోంారు. లే అవుట్ స్థలాల్లో పరిశీలనకు




# పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

పెన్‌పహాడ్,26ఆగష్టు,ప్రభాతవార్త:

పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన మండల శాఖ సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి,గౌరవాధ్యక్షులు బొల్లికొండ కోటయ్య,ఉమ్మడి జిల్లా మాజి అధ్యక్షులు,మసా పత్రిక సంపాదక వర్గ సభ్యులు తంగేళ్ల జితేందర్‌రెడ్డి,మాజి గౌరవాధ్యక్షులు కందుకూరి శివ శంకర్ సమక్షంలో పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికల అధికారులుగా సుంకర లింగమూర్తి,గుండేటి లక్ష్మణరావు వ్యవహరించారు.ఈ సందర్భంగా చంద్రశేక్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా సంద్యాల వినోద్,ప్రధాన కార్యదర్శిగా నల్ల శ్రీనివాసులు,మండల అసోసియేట్ అధ్యక్షులుగా బైరెడ్డి భద్రారెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలిగా మొగిలి సావిత్రి,ఉపాధ్యక్షులుగా దార నాగయ్య,మహిళా కార్యదర్శిగా తన్నీరు ప్రమీల,కార్యదర్శిగా మననే రామిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమ్మాని వెంకటేశ్వర్లు,అల్లాడి సత్యనారాయన, గోదేష్ దయాకర్,గోపగాని యాదగిరి,మామిడి వెంకటయ్య,రాష్ట్ర కార్యదర్శి రాచూరి కృష్ణయ్య,జిల్లా





ఉపాధ్యక్షులు కోనుగంటి గవాస్కర్‌రెడ్డి,శ్రీపాద ఉపేందర్,గునగంటి శ్రీనివాస్,పాఠశాల లింగాల జిహెచ్‌ఎం వంగూరి యుగందర్,పెన్‌పహాడ్ మండల మాజి అధ్యక్షులు నెమ్మాని నాగేశ్వర్‌రావ,సీనియర్ సభ్యులు మహ్మాద్ జమాల్ షరీఫ్,యరగాని లింగయ్య, యర్రంశెట్టి ఉపేందర్,వీరబోయినస ాగయ య్య,శ్రీకాం త్,రవి,అ మరేందర్,యి ాదగిరి,జ ాన్,సక్రు,భిక్షం,త్రివేద, శోభన్,కృష్ణయ్య, ఉపాద్యాయినీలు నాగలక్ష్మి,మాధురి,భవాని,వనజ,సరిత,స్నేహలత,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

## సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,26ఆగష్టు,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు కోరారు.సోమవారం సోమవారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు వర్క్‌షాపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సెప్టెంబర్ మొదటివారం నుండి 15 వ తేదీవరకు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు.ప్రతి పోలింగ్ బూత్‌లో 200 సభ్యత్వాలకు తగ్గకుండా చేయాలని ఆదేశించారు.100 సభ్యత్వాలు చేసినవారికి క్రీయాశీల సభ్యత్వం వస్తుందని,వారికి మండల,జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వాలు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడాలంటే ప్రజా సమస్యలపై మనం చేసే పోరాటాన్ని ప్రజలకు వివరించి సభ్యత్వాలు చేయాలన్నారు.ఈ సందర్భంగా మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా తూముల సాయి,నెమ్మాది నరేష్,మామిడి



దినేష్ ,తౌడోజు జనార్ధనాచారి,ఇసుకపల్లి రవిలను నియమించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్,జిల్లా సభ్యత్వ ప్రముఖ్ చల్లమల్ల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర,మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎంబి అబీద్,మండల అధ్యక్షులు పోకల రాములు, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి మధు, చెన్ను రమణారెడినడ, మహిళ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేసరి శోభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో ఇటీవలే మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పుల యాదయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలను బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్, నాయకులు పురుగుల మచ్చగిరి, కునగళ్ల గణేష్, వెల్మినేటి నాగరాజు, కారుపోతుల సాయి. కునగళ్ల నర్స య్య, పురుగుల అశోక్, కునగళ్ల నరేష్, వంగూరి మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### -నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని నల్గొండ చౌరస్తాలో గల వీరభద్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధ్యక్షులు వల్లపు బాలమల్లు, ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం నుండి నవగ్రహ పూజతో ప్రారంభమై స్వామివారికి అభిషేకం, హోమం, శ్రీ కృష్ణ వ్రతం ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు నక్కల లక్ష్మయ్య జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, యాదవ సంఘం నాయకులు శెట్టి బాలయ్య, నక్కల ఆదినారాయణ, పట్టణం పుర ప్రముఖులు, కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# కౌండిన్య గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా చింతలపాటి రవి

మోతె,26ఆగష్టు,ప్రభాతవార్త:



కౌండిన్య గౌడ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన చింతలపాటి రవిని నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రముఖ న్యాయవాది కెఎల్‌ఎన్ ప్రసాద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజానికి మేలు జరిగే పనులు చేయాలని సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.చింతలపాటి రవి మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి ,సంఘం ఆశయాలకు,లక్ష్యాలకు,సంక్షేమం కోసం ,సామాజికంగా ఆర్థికంగా,రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కెఎల్‌ఎన్ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడుగా ఇమ్మానుయేల్

పెన్‌పహాడ్,26ఆగష్టు,ప్రభాతవార్త:



పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్థన్ అధ్యక్షతన సోమవారం మండల పరిధిలోని అనంతారంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన జి.ఇమ్మానియేల్,జి.రవి నాయక్‌లు మాట్లాడుతూ మండలంలో క్రైస్తువులకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను అందజేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అంతేకాకుండా ఎరవరైనా బిసిసి సర్టిఫికెట్ పొందడానికి సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సంబందిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేవిదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మండలంలోని ప్రతి గ్రామంలో క్రైస్తవుల సమాధులకు స్థలాలు,మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన నిర్మాణం,క్రిస్టియన్ మైనార్టీలకు సంబందించిన లోన్లు,తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టి న్యాయం జరిగేవరకు పోరాడుతామని తెలిపారు. తమను నమ్మి పదవులు అప్పగించిన జిల్లా,నియోజకవర్గ ,మండల నాయకత్వానికి ,క్రైస్తవ పాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన గౌరవాధ్యక్షులుగా ఎన్.జీవరత్నం,డి.గోపాల్‌నాయక్,చీఫ్ అడ్వైజర్‌గా పేరాల రాజరత్నం,గౌరవ సలహాదారులు జెజె సామ్యూల్‌సన్,డి.బోయ రాజ్ నాయక్,ఎల్.లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులు కిన్నెర ఇమ్మానుయేల్, సహాయ కార్యదర్శి డి.రవీందర్ నాయక్, కోశాధికారి ఎం.ఏసురత్నం,మండల మీడియా కన్వీనర్‌గా మామిడి ఎలీషారాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.వీరేష్,ఎల్.సైదా నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు ఆర్.ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సైమన్,కోశాధికారి పిసామ్యూల్,మీడియా కన్వీనర్ జెజె సామ్యూల్‌సన్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోకా ఏసురత్నం, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి.సోలోమమోను రాజు, చివ్వెంల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కోట శాంసన్, సూర్యాపేట వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎజ్రా, మండల మీడియా కో కన్వీనర్ ఎల్ యర్మియా,మండల పాస్టర్లు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -వైద్యసిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలి

## -జిల్లా అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మనోహర్

మోటకొండూర్ ప్రభాతవార్త ఆగష్టు 27:

డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు సేవలు అందించాలని జిల్లా అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మనోహర్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఓపీ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ సేవలు, ఫార్మసీ సేవలు, టీబీ సేలు, ఆసుపత్రి శానిటేషన్‌ను, రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల ఆరోగ్య ఇండికేటర్స్ ను మెరుగుపరచుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లికార్జున్, హెచ్ఈఓ నరసింహ, ఎంఎల్‌హెచ్‌పి పార్వతమ్మ, ఎల్టి సునీత, ఫార్మసిస్ట్ మమత, సైదులు, అంజయ్య, సందీప్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ బీజేపీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ ఎంపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంటే అది బీజేపీ మాత్రమే అని, అదే ఉత్సాహంతో సభ్యత్వాలు భారీగా నమోదు చేయలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ యొక్క రహస్య మిత్రబృందం నేడు కవితా బెయిల్ ద్వారా బయటపడిందని, సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత యొక్క కేసు వాదించింది మొత్తం కాంగ్రెస్‌కు చెందినటువంటి కపిల్ సిఫాల్ బృందం అని, ఇకనైనా చౌకబారు ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు తగదను హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్, ఎన్నం శివ, చందా మహేందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జల్ల భానుచందర్, గజం సంతోష్, పట్టణ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వాయర్ ముంపు రైతుల సమస్యలను తెలుసుకున్న జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని చొక్లా తండ గ్రామంలో జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గతంలో 2021లో ప్రతిపాదన ప్రకారం నష్టపరిహారం కాకుండా 2023 ప్రతిపాదన ప్రకారం నష్టపరిహారం బాధిత రైతులకు అందజేయాలని అన్నారు. కొంతమంది రైతుల నష్టంతో ప్రాజెక్టు నిర్మిస్తే భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్డిఓ అమరేందర్, ఇరిగేషన్ ఎస్సీ, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏపీఓ లింగంపల్లి నరసయ్య, టీఏలు, ఐకేపీ సీసీలు పరశురాం, బాల నరసింహ, పంచాయతీ కార్యదర్శి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన అంటూ కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

### -సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ సమస్యలను పరిష్కరించకపోగా కార్మికులపై దాడి చేస్తున్నదని సీఐటియు అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి వస్తున్న పథకాలను కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఇవ్వవద్దని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, భవన నిర్మాణ కార్మిక యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కూరెళ్ల నరసింహ, శ్రీనివాస్, శివకుమార్, మారయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ జాగృతి నాయకుల సంబరాలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా మంగళవారం భారత జాగృతి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ రావు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్టు చేసి కల్వకుంట్ల కవితని మానసికంగా ఇబ్బంది పెట్టడం బెయిల్ ఇవ్వకుండా జైల్లో గడిపేలా చేయట బాధాకరమన్నారు. న్యాయం గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు మచ్చ చక్రవర్తి, తుంగతుర్తి సంతోష్, ఆకుల నరేష్, యాదవ్, చిన్నం ప్రభాకర్, భాను రిజ్వాన్, మండువా వినయ్, సిలువేరు శివ, జిల్లా మహేందర్, బీఆర్ఎస్ నాయకులు నక్కల చిరంజీవి, గుండబోయిన సురేష్ యాదవ్, పుట్ట వీరేశం తదితరులు పాల్గొన్నారు.


యాదాద్రి భువనగిరి

వార్త

# హైడ్రా పరిధిని యాదాద్రి జిల్లా వరకు పొడిగించాలి

## -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి ప్రభాతవార్త:



హైడ్రా పరిధిని యాదాద్రి భువనగిరి జిల్లా వరకు పొడిగించాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలో విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లలో యాదాద్రిలోనూ బీఆర్ఎస్ నేతలు అక్రమ నిర్మాణాలు అనేకం నిర్మించారని, తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే హైడ్రాను యాదాద్రి జిల్లా పరిధి వరకూ విస్తరించాలని సీఎం రాసిన లేఖలో ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# భూ కబ్జాలను అడ్డుకోవాలి -కబ్జాదారులను కఠినంగా

## శిక్షించాలని తహసిల్దార్‌కి వినతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



బస్వాపూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో 107 సర్వే నెంబర్‌లో లేఅవుట్ చేసి ఇంటి స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందే. ఇంటి స్థలాల్లో కొంత భూమి కబ్జాకు గురవుతుందని, కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని భూ నిర్వాసితులు మంగళవారం స్థానిక తహసిల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ వినతి మేరకు సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏగా

## వీ.శాంతి నిర్మల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏగా వీ.శాంతి నిర్మల మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఏడిగా బాధ్యతలు నిర్వహించిన పద్మావతి ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆలేరు బదిలీ కాగా, మిర్యాలగూడ ఎస్‌టీఎల్‌లో ఏడి ఏగా బాధ్యతలు నిర్వహించిన శాంతి నిర్మల యాదగిరిగుట్ట బదిలీ అయి వచ్చారు. ఏఓలు, ఏఈఓలు నూతన ఏడిఏకి ఆఫీసులో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాముతో విద్యుత్ బ్రేక్ డౌన్

## చెట్ల కొమ్మలతో, వేలాడుతున్న తీగలతో తరుచు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఆగష్టు 27 ప్రభాతవార్త*

విద్యుత్ స్థంభంపైకి పాము పాకి మృతి చెంది తీగలకు తగులుతుండటంతో మంగళవారం నేరేడుచర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర ్పడింది. స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఆర్ 3 కాలువ వెంట ఉన్న విద్యుత్ స్థంభం చుట్టూ పిచ్చి మొక ్కలు మొలవడంతో ఆ మొక్కల నుండి పాము పాకుతూ విద్యుత్ స్థంభం పైకి వెళ్లడంతో తీగలు తగలడంతో తరుచూ బ్రేక్ డౌన్ జరుగుతుండటంతో విద్యుత్ సిబ్బంది అంతరాయానికి గల కారణాలను వెతుకుతూ ఈ స్థంభం వద్దకు రాగానే మృతి చెందిన పాము కనిపించడంతో దానిని తొలగించి విద్యుత్ సరఫరా చేశారు. ఆర్-3 కాలువ వెంట ఉన్న అన్ని విద్యుత్ స్థంభాల చుట్టుపిచ్చి మొక ్కలు పెరిగి ఉన్నాయి. దీంతో విష పురుగులు స్థంబాలను ఎక్కి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అంతేగాకుండా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైతే సి బ్బంది సైతం విదు ్యత్ స్థంభాలను ఎక్కలేని పరిస్థితి ఉంది. పట్టణం, మండలంలో తరుచు విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలడం, ఫీజులు పోవడం, ట్రాన్స్ఫార్మర్‌కు సంబంధించిన ఏదో ఒక పార్ట్ దెబ్బతినడం వల్ల తరుచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటం మామూలైంది. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ప్రతి నిత్యం



ఏదో ఒక కారణంతో విద్యుత్ సరపరాలో అంతరాయం ఏర్పడుతుంది. ప్రస్తుతం వేసవి కాలాన్ని మరిపిస్తున్న ఎండలు, ఉక్కపోతతో ప్రజలు ఒకవైపు తల్లడిల్లుతుండగా మరోవైపు సీజనల్ వ్యాధులతో సతమతమవుతుండగా తరుచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికిగురవుతున్నారు. వానాకాలం పంటకు సాగునీరు విడుదల కావడం, కాలువ నీరందని రైతులు వ్యవసాయ బోర్లు, బావులపై వరినాట్లు చేపట్ ్టడం, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉండటంతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో ఓవర్ లోడ్‌తో విద్యుత్ సమస్యలు ఉత్పన్నమై సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ అధి కారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ ఆర్ఎంపి వైద్యులు బెల్లంకొండ కృష్ణ మృతి

## నివాళులర్పించిన ఆర్ఎంపి, పిఎంపి సంఘం నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ ఆర్ఎంపి వైద్యులు బెల్లంకొండ కృష్ణ మంగళవారం ఉదయం ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు ఎస్‌కె.మన్సూ ్ర అలీ, ప్రధాన కార్యదర్శి సన్నిధి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆత్కూరి శ్రీనివాస్, ఇతర ఆర్ఎంపి నాయకులు సంతాపం తెలిపి ఆయన మృతదేహంపై పూలమాలలువేసి అశ్రు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్సూ ్ర అలీ మాట్లాడుతూ 30 సంవత్సరాలకుపైగా అనుభవ వైద్యుడిగా పట్టణం, ఇతర పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సహాయం అందించి అందరితో కలగొలుపుగా ఉండే దివంగత బెల్లంకొండ కృష్ణ మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తున్నట్లు



పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఈ సందర్బంగా ఓదార్చి ప్రగాఢ సానుభూతినితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి సంఘం నాయకులు పూల రాజు, మదనాచారి, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె.సైదా, బెల్లంకొండ గురవయ ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# టి.వి ఆర్టిస్ట్ అశ్వితకు సన్మానం

## ఘనంగా సన్మానించిన రంగ స్థల కళాకారులు

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద, పౌరాణిక నాటక, నృత్య ప్రదర్శనల సంబరాల ముగింపుసందర్భంగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ప్రజా కళాకారుడు గోపనబోయిన వెంకటేశ్వర్లు మనువరాలు టి.వి.ఆర్టిస్ట్ అశ్వితకు శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగ స్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంచు లింగన్న, చప్పిడి భిక్షం తదితర నాయకులు పాల్గొన్నారు.

# శిశువును విక్రయించారనే అభియోగంపై ప్రాథమిక విచారణ

*కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మర్లపాడు గ్రామం నందు శిశువును విక్రయించారనే విషయంపై గ్రామానికి చెందిన బాల సుందరరావు అనే వ్యక్తి మీద వచ్చిన అభియోగంపై మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ, ఏసిడిపిఓ, సూపర్‌వైజర్లు కలిసి ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సదరు శిశువును కూడా మేము తెచ్చుకోలేదని వ్రాతపూర్వకంగా రాసి కుటుంబ సభ్యుల

# బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం, పుష్పాలంకరణ, తులసిపూజ, ఆరగింపు, మంగళ శాసనం, తీర్ధప్రసాద విని యోగాలు నిర్వహించారు. సాయంత్రం వేళ యాదవులచే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కను ్నల పండువగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధి కారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర ్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ప్రదీప్‌శర్మ, పెద్ద గొల్ల పొదిల నర్సిం ంహారావు యాదవ్, ఉపేందర్ యాదవ్, రాంబాబు, ఎరగాని రామస్వామిగౌడ్, ఎరగాని గోపాలం, పూర్ణ, చరణ్, వీరస్వామి, నర్సిం ంహారావు, మట్టపల్లి, నవీన్, రమేష్, నరేష్, రాంబాబు, శివకృష్ణ, పద్మ,కావేరి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# గ్రామ పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## - ఎంపివో తిరునగరు గోపి

*మేళ్లచెరువు ఆగష్టు 27 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం ఎంపివో తిరునగరు గోపి రికార్డులను పరిశీలించారు. పారిశుద్ధ్యం పనులను, శానిటేషన్,క్లోరినేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాలను, పల్లెప్రకృతి వనాన్ని, సెగ్రిగేషన్ షెడ్‌ను, హరితహారం నర్సరీని, వైకుంఠదామంను, మొక్కల పెంపకంను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపివో మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత పట్ల గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామ పరిశుభ్రతకు గ్రామ ప్రజలు సహక రించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# డెంగీని అరికట్టేందుకు దోమలను నివారించాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు ఆగష్టు 27 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల ఇందిరమ్మ కాలనీలో మంగళవారం డెంగీ జ్వర బాధితులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరామర్శ చేసి జ్వర బాధిత కుటుంబ సభ ్యలతో చర్చించారు. స్థానిక వైద్య సిబ్బందితో పరీక్షలు జరిపించి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్బంగా ఎంపిడివో మాట్లాడుతూ డెంగీ జ్వంలను అరికట్టేందుకు దోమలను నివారించాలని కోరారు. దోమలను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రత, పురవీధుల పరిశ్రుభ్రత, గ్రామ పరిశుభ్రత చాలా ముఖ్యమని వివరించారు. గ్రామపంచాయితీ నిర్వహించే పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహ్మద్ అబ్దు ల్ ఫరీద్‌తో పాటు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది, పలువురుస్తానికులు పాల్గొన్నారు.

# మట్టపల్లిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*మఠంపల్లి ఆగష్టు 27 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, మారుతి లక్ష్మినర్సిం ంహమూర్తిలచే పంచసూక్త విధానంగా పంచామృత అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్నం 12గం.లకు స్వామి వారికి నివేదనలు, సాయంత్రం 6గం.లకు విశేష అరాధనలు, శ్రీకృష్ణ జన్మ వృత్తాంత ప్రవచనములు, సాయంత్రం 7గం. లకు 9 రకాల ప్రసాదాలు, స్వామి వారికి నివేదనలు ఘనంగా శాస్రోక ్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ అనువంశిక ధర ్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరి విజయకుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారిసిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పెద ్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి

తుంగతుర్తి,ఆగష్టు 27 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నూతనం ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవి కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ అధ ్వర్యంలో నిరసన తెలిపి తహసీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తుంగతుర్తి విద్య, వైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే ్యను, జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్,



గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ల మల్లికార్జున్, పడమటి మదు, బొంకూరి నాగరాజు, చింతకుంట్ల సురేష్, తడకమల్ల మదు, కడియం గోపి, కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు ధర్నాను జయప్రదం చేయాలి

### ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ 27 ప్రభాతవార్త



రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఈ నెల 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. షరతులు లేని రుణమాఫీ కోసం ఈ నెల 29 గురువారం నాడు కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు రైతు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు రోజుకొక ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ 29 గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17 వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షలు రైతులు అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని అన్నారు. మండల ఏఓ, బ్యాంకులు, సొసైటీ వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం జూలై 15 రుణమాఫీ కోసం విడుదల చేసిన జీఓ 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీలో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదని రాంబాబు అన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29 గురువారం ఉదయం 11 గంటలకు నల్లగొండ కలెక్టరేట్ ఎదుట రైతె ధర్నాలో రైతులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

### -ప్రాంతీయ ఉద్యాన అధికారి ప్రమిత

తిరుమలగిరి ప్రభాతవార్త:

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.ప్రమిత అన్నారు. తిరుమలగిరి మండల తొండ గ్రామంలో రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపైన రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోని రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయుతిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల బెడద లేదన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఏఈఓలు వెంకట్ రెడ్డి, సాయి చైతన్య, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ పి.అశోక్, క్షేత్ర సహాయకులు నాగరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

మోత్కూర్ ప్రభాతవార్త:



అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ, ఏలాంటి షరతులు లేకుండా వర్తింప చేస్తూ, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, పార్టీ పిలుపు మేరకు, ఈనెల 29న మోత్కూర్ ఎంఆర్ఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో, రుణమాఫీ కానీ రైతులందరూ పాల్గొని, జయప్రదం చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండడ వెంకటనర్సు పిలుపునిచ్చారు.

# ఎల్ఆర్ఎస్ అవశాన్ని సద్వినియోగం చేసుకోండి

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో లేఅవుట్ రేగులరైజేషన్ స్కీమ్ కింద 2020వ సంవత్సరంలో ఓపెన్ ప్లాట్‌కి రూ.1000, లేఅవుట్‌కి రూ.10వేలు కట్టి దరఖాస్తు చేసుకున్న వారందరూ మీ దరఖాస్తుల స్థల పరిశీలన చేయవలసి ఉన్నదని మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మీ యొక్క దరఖాస్తుతో పాటుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవలసిందిగా పట్టణ ప్రజలు ఎల్ఆర్ఎస్ అవశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఫోన్ రికవరీ చేసిన పోలీసులు

నాగారం 27 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన గండమల్ల శోభన్‌బాబు తన మొబైల్ ఫోన్‌ను గత రెండు రోజుల క్రితం బైక్‌పై వెళ్తూ ఫోన్ పోగొట్టుకోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ అప్లికేషన్ నందు నమోదు చేసి ట్రెస్ చేసి మొబైల్ రికవరీ చేసినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరికైనా మొబైల్ ఫోన్ దొరికిన తక్కువ ధరకు మొబైల్ అమ్ముతున్న అపరిచిత వ్యక్తుల నుండి కొనుగోలు చేయవద్దని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ శేఖర్, ఎల్లయ్య, హోంగార్డు లింగరాజు తదితరులు ఉన్నారు.

# కళమ్మకు పలువురు నాయకుల నివాళులు

నాగారం 27 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గండమల్ల లక్ష్మయ్య సతీమణి గండమల్ల కలమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం పలువురు నాయకులు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య, సీనియర్ నాయకులు జాజుల వీరయ్య, పానుగంటి నరసింహారెడ్డి, కమటం శ్రీనివాస్, ఈదుల రమేష్‌చంద్ర, పేరబోయిన నాగరాజు, ఉప్పలయ్య, కొలిపాక సాయికుమార్, వెంకన్న, శ్రీనివాస్, ఎల్లయ్య, మల్లేష్, లింగయ్య, మహేందర్, మహేష్ తదితరులు ఉన్నారు.

# సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు అసౌకర్యం కలిగించవద్దు

### -మున్సిపల్ కమీషనర్

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు మురికి కాలువ నిర్మాణ(హీరో షోరూమ్ సైడ్) పనులు ప్రారంభం కావడం జరుగుందని, కావున పట్టణ ప్రజలు 40 ఫీట్లులోపు ఏర్పాటు చేసుకున్నటువంటి తాత్కాలిక నిర్మాణాలు, మీ యొక్క దుకాణములకు సంబంధించి వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే తక్షనమే తొలగించోగలరని మోత్కూర్ పురపాలక సంఘం కమీషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలి



ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కేయూ రిటైర్డ్ ఉద్యోగ సంఘం బాధ్యులు తెలిపారు. సోమవారం కేయూ గెస్ట్‌హౌస్‌లో (కుర్తా) కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ప్రొ.కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవ తీర్మాణాన్ని ఆమోదింపచేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేయడమే కాకుండా వేలకొద్ది అధ్యాపకుల ఖాళీలను నింపకుండా విద్యాబోధనకు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన నిధులు సమకూర్చకుండా ఉన్నత విద్యను, విశ్వవిద్యాలయాలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విధాన నిర్ణయ ప్రక్రియలో ప్రొ.కోదండరామ్‌కు చురుకైన పాత్ర కల్పించాలని అందుకోసం ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియచేశారు. ప్రొ.కోదండరామ్ విద్యావ్యవస్థలో అపార అనుభవం ఉండడం వలన సమస్యలపై పూర్తి అవగాహన ఉండడం చేత ఇటు అధ్యాపకులకు, విద్యార్థులకు, మేధావులకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ విద్యాభివృద్ధికి తగిన కృషి చేయగలుగుతారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో కుర్తా కార్యవర్గ అధ్యక్షులు ఎ.సదానందం, ఉపాధ్యక్షులు ఎర్రగట్టు స్వామి, జనరల్ సెక్రటరీ వి.రవీందర్, జాయింట్‌సెక్రటరీ వి.క్రిష్టారెడ్డి, కోశాధికారి జి.వీరన్న, సభ్యులు కె.సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఓరుగల్లులో ఘనంగా కృష్ణష్టమి వేడుకలు

## చిన్ని కృష్ణుని గోపికల వేశాదారణలతో హల్‌చల్ చేసిన చిన్నారులు

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త

కృష్ణాష్టమి సందర్భంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని వాడవాడన పలు కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చిన్నికృష్ణుడి గోపికల వేశాదారణలు పలువురిని అలరించాయి. కృష్ణాష్టమి సందర్భంగా దేవాలయాలు కిటకిటలాడగా కొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ఉట్టికొట్టడం లాంటి కార్యక్రమాలు, చావడీలలో గ్రామాల్లోని కూడళ్లలో యువకులు ఏర్పాటు చేసి ఉట్టి కొట్టే పండుగను ఘనంగా జరిపారు. నగరంలోనే కాకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు వేశాదారణలతో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం.

### మల్లికాంబ మనోవికాస కేంద్రంలో....

బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కంఏద్రంలోని చిన్నారులతో కలిసి కృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణపరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వ, జీవన విధానం నాటికలియుగంలోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలను మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన బాండాగారమని పేర్కొన్నారు.అనంతరం కృష్ణుని గోపికల వేషదరలో అలరించిన చిన్నారులను ఎంపీ.డా.కడియం కావ్య మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డీ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో....

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొటున్నారని అన్నారు. సర్వమానవాళికి భగవద్గీత సారాంశం ఒక స్పూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. శ్రీకృష్ణుడు సత్యమార్గాన నడిచారని, ధర్మంవైపు నిలిచారని తెలిపారు. సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్‌యాదవ్, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్‌రావు, ఖలీల్, జానకిరాములు, రవీందర్‌రావు, ప్రభాకర్, వేణు, సంపత్, శ్రీధర్, రఘు, రామ్మూర్తి, వెంకన్న, శరత్, ప్రశాంత్, వీరు, శ్రీకాంత్‌చారి, రాకేష్‌యాదవ్, ప్రణయ్, కుమారస్వామి, రాజశేఖర్, ప్రవీణ్, పావణి, దేవమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

### ఎస్ఎంఆర్ హైస్కూల్‌లో....

హనుమకొండ నక్కలగుట్టలో ఎస్ఎంఆర్ హైస్కూల్లో సోమవారం ఉదయం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు బలరాముడు గోపికల వేషధారణలో అందంగా పాఠశాలకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుగు గోపికలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాలలో యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హైస్కుల్ డైరెక్టర్ మీనా, ముక్తేశ్వర్, ప్రిన్సిపాల్ జయ, టీచర్స్ అనిత, సాగరిక, సుజాత, శ్రీదేవి, రోజా, సుహాసిని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని....

హనుమకొండ 61వ డివిజన్ ఫాతిమానగర్(నాన్యతండా)లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి భగవాన్ శ్రీకృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదట ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణజన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మలు, చిన్ని కృష్ణులు వేశాదారణతో తల్లిదండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ రాభోయే తరానికి స్పూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.









# మామకు తలకొరివి పెట్టిన కోడలు



కేసముద్రం, ఆగస్టు 26, ప్రభాతవార్త

తల కొరివి పెట్టడానికి కొడుకులు, కూతుళ్లు లేకపోవడంతో మామ మరణిస్తే ఆయన అంత్యక్రియల్లో కోడలే తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన యాటగాని వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన ఇద్దరు కొడుకులు కూడా అకాల మరణం చెందగా వెంకటయ్య అంత్యక్రియల కార్యక్రమంలో తలకొరివి పెట్టేందుకు ఎవరు లేకపోవడంతో ఆయన కోడలే ఈ క్రతువు నిర్వహించేందుకు ముందుకొచ్చి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఇదిలా ఉండగా వీరయ్య అంతిమయాత్రలో అదే గ్రామానికి చెందిన టిపిసిసి మాజీ సభ్యుడు గుగులోతు దస్రునాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదరబోయిన సూరయ్య పాల్గొని తమ సంతాపాన్ని తెలిపారు.

# జమలాపురం గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలంలోని జమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హరిజన, గిరిజన గూడల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందువరుసలో ఉన్నాయన్నారు. అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ, సోమవారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, బండి సాయిలు, బాల మల్లేశం, కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 163వ జాతీయ రహదారిపై లారీ బోల్తా

గోవిందరావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :

163వ జాతీయ రహదారిపై గోవిందరావుపేట మండలంలోని పసర గుండ్లవాగు సమీప ప్రాంతంలో సోమవారం ఇసుక టిప్పర్ లారీ వెనుక కుడి ఎడమ టైర్లు పేలడంతో టిప్పర్ ఇసుక లారీ అదుపుతప్పి బోల్తా పడింది. కుడివైపుకు ఉన్న అడవి సర్వీస్ రోడ్డుకి దూసుకొచ్చి బోల్తా పడింది. ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని పసర గ్రామ స్థానికులు అన్నారు.



# కొరివి లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

## కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

*నల్లగొండ 27 ప్రభాతవార్త*

రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో ఏలాంటి కొరివి లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు సత్యం సంఘీభావం తెలిపి మాట్లాడారు. రైతులు వ్యవసాయం సాగు కోసం బ్యాంకులలో చేసిన అప్పులు గత ప్రభుత్వం 1 లక్ష రుణమాఫీ చేస్తామని చేసి మాఫీ చేయకుండా మోసం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొంతమంది రైతులకే రుణమాఫీ చేశారు. అయితే క్షేత్రస్థాయిలో కేవలం 50 శాతానికి మించి రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం పెట్టిన రేషన్ కార్డు షరతులు రైతులకు శాపంగా మారిందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఎవరికి నూతన రేషన్ కార్డులు రాకపోవడంతో ఉమ్మడి కుటుంబంలోనే రైతులకు రేషన్ కార్డు ఉన్నాయని మరికొంతమందికి రేషన్ కార్డులు లేకుండా పోయాయని పేర్కొన్నారు. దీని మూలాన రైతులు రుణమాఫీ విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలాంటి షరతులు లేకుండా భూమి పాస్ పుస్తకం ఉన్న అర్హులైన రైతు లందరికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. రుణమాఫీకి ఆంక్షలు




పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రుణాలు మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బ్యాంకుల అధికారులు కావాలని రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి.మొయినుద్దీన్, గురజా రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోడంగి శ్రవణ్‌కుమార్, బలుగూరి నరసింహ, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు బుర శేఖర్, బండమేది యాదయ్య, వెంకన్న, పాండు, సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు పరిష్కరించాలి

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పనిచేయాలి**

**ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి**

**మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

సాధ్య మైనంత త్వరగా పెండింగ్ కేసులు పరిష్క రించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించ డానికి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలని అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కొత్త






కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయా లన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలుపరుస్తూ సాంకే తిక పరి జ్ఞానాన్ని ఉపయో గించు కుంటూ ప్రజలకు అందు బాటులో ఉంటూ సమర్ధ వంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటివిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలిసింగ్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని బహి రంగ ప్రదేశాల్లో మద్యం సేవించ కుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పిడిఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవ హరించాలని వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ స్టేట్ హైవేలో ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకొని వాటి నియంత్రణకు కావాల్సిన ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్‌బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మినారాయణ, సిఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*మునగాల ప్రభాతవార్త:*

రెండు కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కోదాడ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డి గూడెం నుండి ముకుందాపురం వరకు సుమారుగా మూడున్నర కిలోమీటర్ల రోడ్డు యెక్క ఫార్మేషన్, వెట్ మిక్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. త్వరగా బీటీ రోడ్డు నిర్మాణానికి పూర్తి చెయుటకు తగు చర్యలు తీసుకోవాలని, నిధులను వెంటనే విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పనుల పరిశీలనలో అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమలో పిఆర్ఈఈవి వెంకటయ్య, డిఈఆర్ వెంకట శ్రీ హర్ష, ఏఈ రంగారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్‌లను పరిశీలించిన డిఎస్‌పి శివరామ్‌రెడ్డి

*కేతేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:*



జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు డిఎస్‌పి శివరామిరెడ్డి, సిఐ కొండల్‌రెడ్డి శాలిగౌరారం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యులు కలిసి ఇనుపాముల నుండి ఉప్పలపాడు వరకు ఉన్న యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ విజిట్ చేసి యాక్సిడెంట్ జరగకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలని సమాచారం సేకరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రిపోర్ట్ తయారు చేయడం జరిగిందని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

## మొక్కలు వాతావరణ సమతుల్యతను కాపాడుతాయి

*పెద్దవూర, ఆగస్టు 27 ప్రభాతవార్త:*



మొక్కలు వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని ఎఫ్‌డీవో రాం మోహన్ అన్నారు. మంగళవారం చలకుర్తి గ్రామంలో సంపద వనాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకంతో వర్షాలు రావడంతో పాటు అనేక ప్రాణవాయువు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఏపీవో యాట వెంకటేశ్వర్లు, ప్లానిటేషన్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఫ్లైయింగ్ స్కాడ్ పార్టీ మదుసూదన్, పద్మ బాయి, నవీన్ టాస్, అంజి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో జిల్లా అగ్రగామిగా ఉండాలి

**- బిజెపి పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ శ్రీలతారెడ్డి**

*నేరేడుచర్ల ఆగష్టు 27 ప్రభాతవార్త*

బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో సూర్యాపేట జిల్లా అగ్రగామిగా ఉండాలని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకురాలు, సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ చల్లా శ్రీలతారెడ్డిసూచించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 15 వరకు రాష్ట్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 100 సభ్యత్వాలు నమోదు చేసిన వారికి పార్టీలో క్రియాశీల సభ్యత్వం వస్తుందన్నారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం నేరేడుచర్ల పట్టణ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు ఇంఛార్జ్‌లుగా తాళ్ల నరేందర్‌రెడ్డి, ఊర్మిళ రామ్మూర్తి, శంకర్‌రెడ్డిలను, మండల ఇంఛార్జ్‌లుగా చింతలకుంట్ల రాజేష్‌రెడ్డి, గోడెట్టి పవన్, చింతల చెరువు సతీష్‌లను నియమించారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు పరమేష్‌రెడ్డి, బక్కిరెడ్డి, నాగరాజు, సురేష్, పూర్ణచంద్రరావు, సైదానాయక్ , బాలునాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

